నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

యువకులు స్వశక్తితో ఎదగాలి

- చెన్నకేశవ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన అభిమన్యురెడ్డి



నవతెలంగాణ - రాజాపూర్/ బాలానగర్

రాజాపూర్ మండలం దోండ్లపల్లిలో గ్రామ వార్డు సభ్యులు అయిన దివ్యాంగుడు పండ్ల చెన్నయ్య పెట్టిన శ్రీ చెన్నకేశవ కామన్ సర్వీస్ సెంటర్‌ను భారత రాష్ట్ర సమితి జడ్చర్ల యువ నాయకులు అభిమన్యురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమన్యురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యువకులు తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకొని స్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. యువకులు స్వశక్తితో ఎదుగుతూ అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అభిమన్యురెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ ను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

18న పాలమూరులో అయ్యప్ప పడిపూజ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం పాల్కొండలోని వాసవీ గార్డెన్ లో ఈనెల 18వ తేదీన అయ్యపడి పూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు జ్ఞానజ్యోతి అయ్యప్ప ధర్మప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జె.మనోహర్ శాస్త్రి అన్నారు. జిల్లా కేంద్రం వేపూరిగేరి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం పడిపూజ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా కేరళకు చెందిన శబరిమల మూన్మేల్ శాంతి సుధీర్ సంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పపడి పూజా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటలకు గణపతిహోమం, 8 గంటల నుంచి 10.30 గంటల వరకు బ్రాహ్మణవాడిలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి వేపూరిగేరి ఆంజనేయస్వామి దేవాలయం వరకు అయ్యప్పస్వామి ఊరేగింపు ఉంటుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు భగవతి సేవ, రాత్రి 7 గంటలకు అయ్యప్ప పూజ, అష్టాభిషేకం 8 గంటలకు పడిపూజ మహోత్సవం, హరివరాసనం నిర్వహిస్తామని తెలిపారు. ఈ పడిపూజలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ జితేందర్రెడ్డితోపాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పడిపూజల్లో జిల్లాలోని అయ్యప్ప స్వాములు, భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు ముత్యం, సీమ నరేందర్, విజయ్ కుమార్, గుండవెంకటేశ్, ఎదిరె ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తులు ఇవ్వాలి

- మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీరామ్

నవతెలంగాణ- కోడేరు



రైతుబంధు యాసంగి 2023 కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోడేరు మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోడేరు మండలంలో కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు ఇంతకుముందు రైతు బంధు రాని రైతులు యాసంగి 2023 రైతు బంధు పథకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు వెంట పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లను జతపరిచి అందజేయాలని ఆయన రైతులకు సూచించారు.

కోరుకొండ సైనిక్ పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ పాఠశాలలో ప్రవేశం పొందాలనుకునే 6, 9వ తరగతి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి, 9వ తరగతిలో ప్రవేశానికి గానూ 21-1-2024 ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు 16-12-2023 లోపల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు www.nta.ac.in%%https://exams.nta.ac.in/AISSEEలో చూడ వచ్చని తెలియజేశారు.

చనిపోయి నలుగురిని బతికించడం గొప్ప విషయం

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం

చనిపోయిన వ్యక్తి మరో నలుగురుని బతికించడం గొప్ప విషయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన నక్కల రాములు ఇటీవల రోడ్ ప్రమాదంలో తలకు తీవ్ర గాయలై హైదరబాద్ లోని యశోద హాస్పిటల్ లో బ్రెయిన్ డెడ్ తో చనిపోవడం జరిగింది.చనిపోయిన వ్యక్తి అవయువాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారని గ్రామస్తులు కొనియాడారు.ఆసుపత్రిలో చికిత్స ఖర్చులు సుమారు 2లక్షల 50వేలు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాఫీ చేయించారన్నారు. శుక్రవారం కానాయపల్లిలో జరగిన అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే ఆల హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీరి వెంట జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, గాడిల ప్రశాంత్, ఉద్యమకారులు శేఖర్ గౌడ్, నక్కల శాంతన్న, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, రఘువర్ధన్ రెడ్డి, నారోత్తం రెడ్డి, ఉప్పరి యాదన్న, గ్రామ అధ్యక్షుడు హోటల్ రాజు, కుర్మయ్య, రవీందర్ గౌడ్, ధనుష్, మొగులయ్య, నక్కల చిన్న నర్సింహ, బొబరయ్య, బాబు, కిరణ్, మహేష్, వికాస్ తదితరులు ఉన్నారు.

న్యాయపట్టభద్రుల నుంచి ఆర్థిక సహాయానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల న్యాయపట్టభద్రులకు ఆర్థిక సహాయం అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి నుషిత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవో ఎంఎస్ 13 ఎస్ సి డి 21 సెప్టెంబర్ 2023 ద్వారా ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల న్యాయపట్టబద్దులకు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. అర్హత కలిగిన షెడ్యూల్డ్ కులాల న్యాయపట్ట బద్రులు అందరూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ఒక జిల్లాకు ఎనిమిది సీట్లు మాత్రమే పరిమితం ఉండేదని ప్రస్తుతం ఎలాంటి పరిమితి లేకుండా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. న్యాయపట్టభద్రుల విద్యార్థులందరికీ నేలకు స్టైఫండ్ 1000 రూపాయల నుంచి 3,000 కు పెంచబడిందన్నారు. ఈ పద్ధతిన మూడు సంవత్సరాల పాటు అందిస్తున్నామన్నారు. డిజిటల్ బుక్స్, ఫర్నిచర్, కంప్యూటర్, లాయర్ డ్రస్ కోసం 6000 నుంచి 50 వేలకు పెంచబడిందన్నారు. బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకునేందుకు రూ. 585 రూపాయల నుంచి బార్ కౌన్సిల్ ఛార్జ్ చేసే అసలు ఫీజు పెంచి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి వనపర్తి జిల్లాకు చెందిన న్యాయపట్ట భద్రులు అందరూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



అసెంబ్లీ నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ తోపాటు ఇతర నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం కలిశారు. స్పీకర్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలను సన్మానం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అవేజ్ అహ్మద్ వారికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ నయీమ్ సద్దాం, టిపిసిసి కార్యదర్శి సందీప్, రాష్ట్ర నాయకులు విజయ్ యాదవ్, కర్ణం సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు నవాజ్, సమీర్, నాయకులు ముహిబ్, అంజద్ పాల్గొన్నారు.

వివక్షలో బిఎల్ఓలు

- ఐదేండ్లలో ఇచ్చింది రూ.5000 మాత్రమే
- ఎన్నికల నిర్వహణలో 8 రోజులకు ఇచ్చింది రూ. 250 మాత్రమే
- స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రతి ఆదివారం అదనపు బాధ్యతలు వీల్ చైర్ నడిపే ఆయాలకు
- సైతం మొండి చెయ్యి

ఎన్నికల నిర్వహణ ఓటర్ల నమోదు తప్పొప్పులు సరిదిద్దడం వంటి పనులు చేయడంలో బిఎల్ఓలే కీలకం. ఈ పనులను అంగన్వాడీలే చేస్తుంటారు. ఐదు సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు ఎన్నికల విధులను నిర్వహించినప్పటికీ అంగన్వాడీలకు కనీస గౌరవేతనం లేదు. స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రతి ఆదివారం వీరి చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నా గౌరవ వేతనం అందడం లేదు.



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూగ్‌నగర్ జిల్లాలో రెండు వేలకు పైగా అంగన్వాడీ కార్యకర్తలు బిఎల్ఓలు గా పని చేస్తున్నారు. అంగన్వాడీలో వచ్చే వేతనానికి తోడుగా బిఎల్ఓ నుండి కొంత ఆదాయం వస్తే తమ కుటుంబం నడుస్తుందని ఆశపడ్డారు. కానీ ఎన్నికల సంఘం తమ సమస్యను గుర్తించడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం కూడా వివక్ష కనబరిచిందని అంటున్నారు. 2008లో అంగన్వాడీలను ఓటరు నమోదు కోసం బిఎల్ఓగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు సార్లు ఎన్నికలు అయ్యాయి. ప్రతి ఎన్నికల్లో 15 రోజులకు పైగా పని చేయాల్సి ఉంటుంది. ఎన్నికల రోజు ఉదయం ఐదు గంటల నుండి రాత్రి పోలింగ్ సిబ్బంది వెళ్లే దాకా విధులు నిర్వహించాల్సి ఉంది. 15 రోజులు పని చేయించుకుని జిల్లా మెజిస్ట్రేట్ ఉన్న కలెక్టర్ రెండు వందల యాభై రూపాయలు చేతులో పెడుతున్నారని వాపోయారు. అంగన్వాడీలు బిఎల్వోలుగా అనేక విధులు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువకుడిని ఓటరుగా నమోదు చేయడం ప్రాథమిక పని. ఆ తర్వాత ఎవరైనా బదిలీపై వెళ్లినా ఇతర ప్రాంతాల నుండి వచ్చినా మరోసారి నమోదు చేయాల్సి ఉంటుంది. మరణించిన వారిని తొలగించడం నూతనంగా వచ్చిన వారిని చేర్పించడం వంటి పనులు నిరంతరం చేస్తారు. ప్రతి ఆదివారం స్పెషల్ డ్రైవ్ పేరుతో పోలింగ్ స్టేషన్ ముందు ఉండాలి. ఫామ్ 6, 8 ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. ప్రతీ ఏడాది జనవరి 25న జాతీయ ఓటరు నమోదు దినము రోజు ఓటు పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంటుంది. ఈ పనిని కూడా బిఎల్ఓలే చేయాల్సి వస్తుంది. పోలింగ్ స్టేషన్ల దగ్గర ముగ్గులు వేసి ప్రజలకు అవగాహన చేయిస్తారు. చేసిన కార్యక్రమాన్ని ఫోటో ద్వారా వాట్సాప్ ద్వారా అధికారులకు చేరవేయాలి. కొందరు తమ అప్లికేషన్లో పొరపాటుగా ఇంటి నెంబర్లు రాయడంతో ఓటర్ లిస్టులో చిరునామా మారిపోతుంది. దీనిని సరి చేయాల్సిన బాధ్యత కూడా బీఎల్ఓ లకే ఉంటుంది. ఎన్నికల సమయంలో పోలింగ్ చీటీల పంపిణీ పేరుతో ఏడు రోజులు పనిచేస్తారు. పోలింగ్ రోజు ఉదయం 5 గంటల నుండి రాత్రి పది దాకా ఎన్నికల నిర్వహణలో ఉండాల్సి ఉంటుంది. ఇంత చేసినా ఎన్నికల రోజు కేవలం 250 రూపాయలు ఇస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. వీల్ చైర్స్‌లో ఓటర్లను తరలించిన ఆయాలకు ఒక టీ షర్ట్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ రంగ శాఖలో అనేక సంక్షేమ పథకాల అమలులో ఆయాలు కీలక పాత్ర పోషిస్తున్నా సరైన వేతనం రావడం లేదని, వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

మాకు ఇచ్చే గౌరవం ఇదేనా?



రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని ప్రచారం చేసుకుం టున్నారు. అంగ న్వాడీల చేత పది రోజులు పని చేయిం చుకుని రూ 250 లు చేతులు పెట్టారు. పై అధి కారులు సైతం పోలింగ్‌కు వస్తే గౌర వంగా ఇంతే తీసు కుం టారామా? పై ఎందుకు వివక్ష చూపుతున్నారు.

చంద్రకళ (బిఎల్ఓ), తెలకపల్లి

బిఎల్ఓలకు విధులకు తగిన గౌరవ వేతనం ఇవ్వాలి.

రాష్ట్ర ప్రభుత్వం బిఎల్ఓల చేత వెట్టిచాకిరి చేయించుకోవడం సరికాదు. పది రోజులు పని చేయించుకుని నామమాత్రమైన డబ్బులు ఇవ్వడం సమంజసం కాదు. ప్రభుత్వం అంగన్వాడీలను బిఎల్ఓ విధులనుండి మినహాయించాలి. లేనిచో వీరికి మిగతా పోలింగ్ ఆఫీసర్ల మాదిరిగానే గౌరవ వేతనం చెల్లించాలి. పేరుకే ఆఫీసరు అని చెబుతూ వేతనంలో అధమంగా చూడడం సరికాదు.

ఆర్ శ్రీనివాసులు
సిఐటీయు జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి మరువలేనిది

మిడ్జిల్ సమావేశంలో ఎంపీపీ, జడ్పిటిసి



నవ తెలంగాణ- మిడ్జిల్

రాజకీయాలకతీతంగా గ్రామాలు అభివృద్ధిలో సర్పంచుల కృషి మరువలేనిదనిఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. ప్రజల అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. శుక్రవారం ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , మండలం లోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీటీసీలు, సర్పంచ్ లు సహకారం అందించాలని కోరారు. గత 9 ఏండ్లుగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సహకారంతో పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు పని చేయడంతో పాటు గ్రామాలను బాగా అభివృద్ధి చేశామన్నారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధిని మండల శాఖ అధికారులు సమావేశంలో చదివి సభ్యులకు వివరించారు. రానున్న వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీపీ, జడ్పిటిసి అధికారులకు సూచించారు. విద్యుత్ కోత లేకుండా విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, నిరంతరంగా మిషన్ భగీరథ నీటి సరఫరాను ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రామాల సర్పంచులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదే విదంగా నూతనంగా ఎన్నికైన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం, ఎమ్మెల్యే రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేయాలని, మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, రవీందర్ గౌడ్, ఎంపీడీవో సాయిలక్ష్మి, ఎం పి ఓ అనురాధ, ఎంపీటీసీలు యశోద పాండు, వసంత రమేష్ నాయక్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి , సర్పంచులు నారాయణరెడ్డి, మంగమ్మ శ్రీనివాసులు, రాధిక వెంకట్ రెడ్డి, మేఘన ఒకృష్ణ నాయక్ ,మంజుల భాస్కర్ నాయక్, సునీత నరసింహారెడ్డి, అక్తర్ బేగం,బాలమ్మ , వివిధ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు మరువలేనివి

జడ్పిటిసి శశిరేఖ బాలు



నవ తెలంగాణ మిడ్జిల్

గ్రామాలు అభివృద్ధి చెందడంలో సర్పంచ్ల సేవలు మరువలేనివని రాజకీయాల కతీతంగా ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందరికీ అందే విధంగా అన్ని గ్రామాల సర్పంచులు ఎంతో కృషి చేశారని వారి సేవలు ఎప్పటికీ కూడా గ్రామాలలో ఉన్న ప్రజలు మరిచి పోరని జడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మంది రంలో అన్ని గ్రామాల సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులతో కలిసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు సమాజం లో ఆమె మాట్లాడుతూ. ఈరోజు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని ప్రజలు ఎప్పుడు కూడా సర్పంచుల సేవలు మర్చిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ, ఎంపీటీసీలు యశోద పాండు, వసంత రమేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్లు మంగమ్మ శ్రీనివాసులు, రాధిక వెంకట్రెడ్డి ,రాధిక ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు ఇమ్రాన్, ప్రశాంత్ , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సాయన్న రమేష్ శ్రీనివాస్ మధు కుమార్, వెంకటేష్ ,సుదర్శన్, ఖలీల్, నరేష్ కుమార్, లాలు, రాజశ్రీ, ప్రీతి, శ్రీవాణి ,జ్యోతి, భాగ్యలక్ష్మి ,కృష్ణవేణి, శైలజ, వేనమ్మా ,విజయ , తదితరులు పాల్గొన్నారు

ఆధార్ కార్డు ఉంటేనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

నవతెలంగాణ- బాలానగర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యానికి మహిళలు తప్పనిసరిగా ఆధార్‌కార్డు చూపాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మహిళలు ఆధార్ కార్డు చూపితేనే జీరో టికెట్ కండక్టర్ ఇస్తారని అన్నారు. ఎక్కడినుండి ఎక్కడి వరకు ప్రయాణం చేస్తారనేది కండక్టర్కు తెలపాలని అప్పుడే జీరో టికెట్ ఇస్తారని ఆయన వెల్లడించారు. ఆధార్ గుర్తింపు కార్డు లేనిపక్షంలో కచ్చితంగా టికెట్ తీసు కోవాల్సి వస్తుందని ఆయన మహిళలను కోరారు.

క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ- మిడ్జిల్



వారం రోజులు మించి దగ్గు ఉంటే వెంటనే రోగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు చేయించుకోవాలని, టీబీ జిల్లా అధికారి రఫీక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలు నిర్వహించారు. మొబైల్ వ్యాన్ ద్వారా 236 మందిని తెమడ ఎక్స్రే పరీక్షలు నిర్వహిం చినట్లు తెలిపారు. కిబి సోకిన ట్లయితే దగ్గినప్పుడు తప్పనిసరిగా రుమాలు ,టవల, మూతికి అడ్డం పెట్టుకోవాలని సూచించారు. టిబి సోకినవారు వైద్య సిబ్బంది సూచించే మందులు తప్పకుండా తీసుకోవాలని ఇతరులకు సోకకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి గోపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య,సంపత్ కుమార్, మహేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాడు కిటకిట ..నేడు వెలవెల

- ఎంపీపీ ఆఫీసుకు రారు
- జెడ్పిటిసి జిల్లాకు పరిమితం
- ఎంపీడీవో లేడు.
- అంతా ఆన్‌లైన్ మహిమ



నాడు సమస్యలను చెప్పుకునేందుకు మండల ప్రభుత్వ ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రజలు చెప్పులు అరిగేలా తిరిగేవారు ప్రస్తుతం ఆన్‌లైన్ కావడంతో ప్రభుత్వ కార్యాలయానికి జనం రావటం లేదు. నాడు జనంతో కిటకిటలాడే ప్రభుత్వ కార్యాలయం నేడు జనం లేక వెలవెలబోతోంది అంతా ఆన్‌లైన్ కావడంతో వాట్సాప్ ఫోన్ ద్వారానే సమాచారం వెళ్ళిపోతుంది. గతంలో ప్రజలు తాగునీటి కోసం ప్రజలు ఖాళీ బిందెలతో ధర్నాలు నిర్వహించేవారు.

నవతెలంగాణ - బాలానగర్

మండల గ్రామ కార్యదర్శులు గ్రామాలలోనే పెన్షన్ దరఖాస్తులు తీసుకోవడం, ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరుగుతుంది. మీ సేవలో దరఖాస్తు చేసుకుం టున్నారు. ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో పదిమంది సిబ్బందికి గాను నేడు ఇద్దరు ముగ్గురితోనే పనులు జరుగుతున్నాయి. మండల అధ్యక్ష రాలు అసలే ఆఫీసుకు రారనే విమర్శలున్నాయి. జడ్పిటిసి సభ్యురాలు జిల్లాకే పరిమితం కావడం.. మండల అభివృద్ధి అధికారి లేకపో వడంతో ఆఫీసు బోసిపోతుంది.

మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కమల కార్యాలయానికి రావడం మరిచిపోయారని స్థానికులు అంటున్నారు. ఇక ప్రజల సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని ప్రశ్నిస్తున్నారు. జిల్లా ప్రాదేశిక సభ్యురాలు జలుపుల కళ్యాణి జిల్లా పరిషత్‌కి పరిమితమ అసలు ఆఫీసు ముఖం చూడటం లేదని పలువురు వాపోతున్నారు. ప్రజల సమస్యలు తీర్చే ప్రజాప్రతినిధులే కార్యాలయాలకు రాకపోతే సమస్యలు ఎక్కడ పరిష్కారం అవుతాయని స్థానిక ప్రజలు అంటున్నారు.

లీవ్‌లో మండల అభివృద్ధి అధికారి.

మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు స్వగ్రామం నిజామాబాద్ జిల్లా. ఎన్నికల కంటే ముందు ఇక్కడే పనిచేయడంతో ఎన్నికలు అయి పోయిన తర్వాత లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లినట్టు తెలిసింది.

నవతెలంగాణ
వనపర్తి
శుక్రవారం సెప్టెంబర్ 01, 2023 www.navatelangana.com
2

ఏపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మృతి పట్ల సిపిఎం సంతాపం



నవతెలంగాణ వనపర్తి : ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కామ్రేడ్ షేక్ సాబ్జి మృతి పట్ల సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ జిల్లా కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటనలో వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. షేక్ సాబ్జి మృతి ఆంధ్రప్రదేశ్ సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

ఆటపాటలతో విద్యను బోధించాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు ఆటపాటలతో విద్యను బోధించాలని ఎంపీడీవో కథలప్ప అన్నారు మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు పౌష్టికారం సరి అందుతుందా లేదా ఆరా తీశారు ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని చిన్నారులకు పక్కాగా అమలు చేయాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం నర్సరీని పరిశీలన చేశారు కవర్లలో విత్తనాలు ఎలా విత్తుతున్నారు పరిశీలించారు విత్తనాలు వేసిన తర్వాత తరచు నీరు అందించాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త తిరుపతమ్మ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ మండల కార్యదర్శిగా అబ్దుల్



నవ తెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలానికి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా అబ్దుల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పార్టీ పార్టీ అభివద్ధికి కషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ అధ్యక్షులు రహమతుల్లా, రఫిక్ ,తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుకు అవకాశం

మండల తాసిల్దార్ రాజు



ఆత్మకూరు; మండల పరిధిలోని ప్రజలు కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ మరోసారి అవకాశం కల్పించినట్టు ఆత్మకూరు మండల తాసిల్దార్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కొత్త ఓటర్లు తమ ఓటు నమోదు జనవరి 22 వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు .కొత్త ఓటర్ల జాబితా ఫిబ్రవరి 8న ప్రకటించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోండి

- వ్యవసాయ విస్తరణ అధికారి స్పందన

నవతెలంగాణ - మదనాపురం

భూములకు సంబంధించి ఇటీవల కొత్త పాసు పుస్తకాలను పొందిన మండల రైతులందరూ రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి స్పందన తెలిపారు. శుక్రవారం విలేఖరులతో ఆమె మాట్లాడారు. గురువారం,శుక్రవారం నాడు రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఇటీవల మండలములో కొత్తగా 263 మంది రైతులు పాస్ పుస్తకాలను పొందారన్నారు.వారందరూ దరఖాస్తు చేసుకుంటే ప్రస్తుతం రైతు బంధు డబ్బులు వారి ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. పాస్ బుక్, బ్యాంకు ఖాతా బుక్, ఆధార్ కార్డు జిరాక్సులను మండల ఏఈఓలకు సమర్పించాలని ఆమె సూచించారు.

ఉచితంగా కంప్యూటర్ ఉచిత శిక్షణ..

- డి ఆర్ డి ఓ పి నరసింహులు

నవతెలంగాణ -వనపర్తి

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్మికుల కుటుంబాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం వారి పిల్లలకు, నిరుద్యోగ యువతీ యువకులకు డి ఆర్ డి ఎ - ఈజీ ఎం ఎం వారి ఆధ్వర్యంలో 90 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి పి నరసింహులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018- 19 ఆర్థిక సంవత్సరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 100 రోజుల పని పూర్తి చేసుకున్న కార్మికుల కుటుంబాల విద్యార్థులకు ఈ ఉచిత శిక్షణ వర్తిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ కోసం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కుటుంబాల్లోని పిల్లలతో పాటు నిరుద్యోగ యువతకు అవకాశం ఉంటుందన్నారు. 2018 నుంచి 2023 సంవత్సరం వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 100 రోజులు పనిచేసిన కుటుంబాల వారి విద్యార్థులతో పాటు నిరుద్యోగ యువత అయి ఉండాలన్నారు. అందులోనూ పదవ తరగతి పాసై ఉండాలన్నారు. 18 సంవత్సరాల వయస్సు పూర్తయి ఉండాలని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం పరిధిలోని రాజపేట తండా వై టి సి సెంటర్లో ఈ నెల 16వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఎం ఎస్ ఆఫీస్, సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి, రోజుకు రూ.257 లు, ఒక జత యూనిఫామ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పేద ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఏదైనా సమాచారం కోసం 9494885056, 7396661998 నంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

డిసెంబర్ 30న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



వనపర్తి : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 30వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ సునీత సూచించారు.జాతీయ లోక్ అదాలత్ పై ప్రధాన న్యాయమూర్తి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీవ్ మార్గం ద్వారా రాజమార్గం ఏర్పడుతుందని తెలిపారు.కోర్టులో పెండింగ్ లో ఉన్న 2020 నాటి భార్యాభర్తల కేసును శుక్రవారం ప్రీ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. మూడేళ్ల నాటి ఈ కేసును పరిష్కరించడం ద్వారా వాది, ప్రతివాదులకు కూడా గర్వకారణమని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు హాజరయ్యారు.

వికసిప్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

- నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సంచాలకులు రాజ్ కుమార్ మిశ్రా



నవ తెలంగాణ -వనపర్తి

డిసెంబర్,16 నుండి జనవరి, 26 వరకు వనపర్తి జిల్లాలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సంచాలకులు రాజ్ కుమార్ మిశ్రా కోరారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులను గుర్తించి అందించేందుకు గానూ భారత ప్రధాని నరేంద్ర మోడీ డిసెంబర్ 16న సాయంత్రం 4.00 గంటలకు ఢిల్లీ నుండి వర్చువల్ ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ఐ .డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ఎస్ .తిరుపతి రావు, జిల్లా అధికారులతో నేషనల్ వాటర్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ సంచాలకులు సమీక్షా సమావేశం నిర్వహించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం తరపున రాజ్ కుమార్ మిశ్రా ను వనపర్తి జిల్లాకు నియమించినట్లు తెలిపారు. ఈ యాత్ర కోసం జిల్లాకు రెండు ఐ.ఈ.సి. (ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్) వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో వాహనం ద్వారా రోజుకు రెండు నుండి మూడు గ్రామాలు లేదా మున్సిపాలిటీ వార్డుల వారీగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ 17 రకాల పథకాలను



ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ఈ పథకాలను ఇప్పటివరకూ పొందని లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలను అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక నోడల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో సైతం లబ్దిదారులను గుర్తించటం, లబ్ది చేకూర్చడం ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యంగా తెలియజేశారు. గ్రామాల్లో సందర్శించి ప్రధాని ఇచ్చిన రికార్డింగ్ వీడియోను ప్రదర్శించటం, కేంద్ర పథకాలను పొందిన లబ్దిదారులతో మాట్లాడించటం, అర్హులను గుర్తించటం వారికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ పాఠశాలల్లో సైతం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం వంటివి ఇందులో భాగంగా పేర్కొన్నారు. రైతుల పొలాల్లో భూసారం, సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన , పారిశుధ్యం, వైద్య సలహాలు, మొక్కలు నాటడం ఇందులో భాగంగా ఉంటాయని తెలిపారు. 255 గ్రామ పంచాయతీలతో పాటు మున్సిపల్ వార్డులలో సైతం ఈ యాత్ర నిర్వహించటం జరుగుతుందని ఇందుకు రూట్ మ్యాప్ తయారు చేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజైన రేపు మధ్యాహ్నం 4.00 గంటలకు వనపర్తి మండలంలో పెద్ద గూడెం గ్రామం, ఘనపూర్ మండలంలోని సోలిపూర్ లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలోని సంబధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయి 2947 నాటికి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్నందున అప్పటి వరకు అభివృద్ధి చెందిన దేశం గా ప్రకటించుకునే విధంగా ప్రతి ఒక్కరూ అన్ని అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వాటిని ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్ళడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాతను వనపర్తి జిల్లాలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు కార్యక్రమం విజయవంతం అయ్యేవిదంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శశికుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక విధ్వంసం కాదు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చాం

- గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొ చ్చామని, ఆర్థిక విధ్వం సానికి పాల్పడలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి శుక్రవారం స్పందించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల పేరుతో పథకాల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. అసె ంబ్లీలో రాష్ట్ర అభివద్ధిపై గవర్నర్ చేసిన ప్రసంగంలా లేదని, ఎన్నికల ముందు కాంగ్రెస్ మాట్లాడిన ప్రచార మాటలా,కాంగ్రెస్ మ్యాని ఫెస్టోనా అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.మొత్తం గవర్నర్ ప్రసంగం లో తెలంగాణ ఈ పది సంవత్సరాలలో తిరోగమనం లో ఉంది అన్నట్టు చెప్పారని అన్నారు.అదే నిజమైతే మరి కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్బిఐ,ఎస్ ఐ టి ఐ నిటి ఆయోగ్ రిపోర్ట్, యుఎన్ఓ ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు ఇచ్చిన అవార్డులు,గుర్తింపులు ఏమవు తాయని అన్నారు. తెలంగాణలో పండుతున్న పంటలు సత్యం అని, వస్తున్న కరంటు సత్యం అని, పారుతున్న నీళ్ల సత్యం అని, పెరిగిన తలసరి ఆదాయం సత్యం అని,జరిగిన హైదరాబాద్ అభివృద్ధి సత్యం అని, గ్రామాలలో స్వచ్ఛత సత్యం అని,పట్టణాల సుందరీక రణ సత్యం అని,ఎస్ ఓ టి ఆర్ లో తెలంగాణ దేశానికి తలమాని కంగా ఉన్నదన్నది సత్యం అని, ఐటీ ఇండస్ట్రీ అభివద్ధి సత్యం అని అన్నారు.అబద్దాలు చెప్పడం వలన అభాసు పాలు కావడం తప్ప ఏమీ ఉండదని పేర్కొన్నారు.తొమ్మిదిన్నరేండ్ల పాలన మీద బురదజల్లే కంటే 6 గ్యారంటీల అమలు మీద కాంగ్రెస్ పార్టీ శ్రద్ధ వహిస్తే మంచిదని సూచించారు.విద్యుత్ శాఖలో రూ.86 వేల కోట్ల అప్పులను చూపడం హస్యాస్పదమ న్నారు.పదేండ్లలో ఉచిత విద్యుత్ కోసం రూ.42 వేల కోట్లు, రూ.26 వేల కోట్లతో యాదాద్రి పవర్ ప్లాంట్, 6 నుండి 25 కు పెరిగిన 400 కేవీ సబ్ స్టేషన్లు, 51 నుండి 103కు పెరిగిన 220 కేవీ సబ్ స్టేషన్లు, 176 నుండి 250కి పెరిగిన 132 కేవీ సబ్ స్టేషన్లు, 2138 నుండి 3250కి పెరిగిన 33/11 కేవీ సబ్ స్టేషన్లు దాచేస్తే దాగని సత్యాలన్నారు.తెలంగాణ ఏర్పడే నాట కి 7778 మెగావాట్లు ఉన్న విద్యుత్ స్థాపిత సామర్థ్యం 2023 మే నాటికి 18,567 మెగావాట్లకు పెంచుకు న్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు లోబడి అత్యంత తక్కువగా రుణాలు తీసుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అవునా?కాదా ఈ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు మాని ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తుందో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయకున్నా..నష్టం చేయకుంటే చాలని అన్నారు.

పిడిఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం



నవతెలంగాణ- ఆత్మకూర్

వనపర్తి జిల్లా కేంద్రంలో యాదవ సంఘం భవనంలో పిడిఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించినట్టు ఐఎఫ్ టి యు జిల్లా కోశాధికారి సిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ సమావేశానికి అధ్యక్షతగా జిల్లా అధ్యక్షులు గణేష్, ముఖ్య వక్తలుగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ సిపిఐ ఎంఎల్ (ప్రజాపంత) జిల్లా కార్యదర్శి హనుమంతు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి అరుణ్ కుమార్ పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రామకష్ణ మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాల కోసం అనేకమంది విద్యార్థులు ప్రాణాత్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకుంటే అవి ఏమీ నెరవేరలేదని అన్నారు. అందుకోసమే ప్రజలు, నిరుద్యోగులు, ఏకమై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ సకాలంలో ఇవ్వకపోతే పోరాటం తప్పదన్నారు. రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేసి నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలన్నారు. చరిత్రలో ఏ పోరాటం చేసినా విద్యార్థులు తప్పకుండా పాల్గొనాలని అన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా వెంకటేష్, కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా గణేష్, కమిటీ సభ్యులుగా గౌతం ,విజయ్ మోహన్ ,వెంకటేష్ ,అశోక్ దీవెన ,ఇద్దరు కోఆప్షన్ సభ్యులు మొత్తం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

మహిళా రక్షణ పై అవగాహన కలిగి ఉండాలి

- ఈవ్ టీజింగ్,మూఢనమ్మకాలు బాల్య వివాహాలపై చైతన్యం అవ్వాలి
- ఏ హెచ్ టి యు ఎస్ ఐ అంజద్,ఐ టి కోర్ టీమ్ యస్ ఐ అభిషేక్ రెడ్డిలు





నవతెలంగాణ -వనపర్తి : విద్యార్థినిలు మహిళా రక్షణ పై అవగాహన కలిగి ఉండాలని ఏ హెచ్ టి యు ఎస్ ఐ అంజద్, ఐ టి కోర్ టీమ్ యస్ ఐ అభిషేక్ రెడ్డిలు అన్నారు. జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానిసారం వనపర్తి జిల్లా ఏ హెచ్ టి యు (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము), ఐటి కోర్ టీమ్ యస్ ఐ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రము లోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో ఐటీ కోర్ టీమ్, ఏ హెచ్ టి యు కార్యకలాపాలు, ఈవ్-టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ హెచ్ టి యు ఎస్ ఐ అంజద్, ఐ టి కోర్ టీమ్ యస్ ఐ అభిషేక్ రెడ్డిలు మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి? ఇది ఎలా పని చేస్తుంది? షి టీం ను ఎలా సంప్రదించాలి, యు టీజింగ్, హ్యూమన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్క్ లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, సరిహద్దు కార్మికులు, ఇంటర్నెట్ భద్రత, సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారు, వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయడం వంటివి తెలపరాదని సూచించారు.

సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ, భద్రత కొలత ల గురించి చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని అని తెలిపారు. ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 14 సంవత్సరాలలోపు బాల బాలికలను పనిలో పెట్టుకోకూడదన్నారు. గృహలలో పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారన్నారు. బాలలు ఎవరైనా తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని తెలిపారు. బాల్యం ఎంతో మధురమైనదని, పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే బాల్యం ఎంతో ముఖ్యమైనదన్నారు. అట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని పై ఉన్నదని అన్నారు. మహిళలను ఉద్దేషించి తెలుపుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ హెచ్ టి యు) ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఫిర్యాదును అందుకున్న వెంటనే ఏ హెచ్ టి యు పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కాలర్స్ జూనియర్ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలి

- గ్రామాలు దండోర ఉద్యమకేంద్రాలుగా మారాలి
- దేశమే నివ్వరబోయేలా మన శక్తిని చాటాం..
- జాతిని అన్ని విధాలుగా సిద్ధం చేద్దాం
- కొమ్ము చెన్నకేశవులు మహాజన్



నవతెలంగాణ- వనపర్తి : ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా,నిర్మాణాత్మకంగా బలోపేతం చేస్తూ ఈనెల రోజులు క్షేత్రస్థాయిలో కమిటీల నిర్మాణాన్ని చేపడుతూ నాయకత్వం శ్రమించాలనీ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్ని విధాలుగా జాతిని సిద్ధం చేయాలని ఎం ఆర్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మహాజన్ పిలుపునిచ్చారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంబి గార్డెన్ ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎంఎస్పి, ఎమ్ ఎస్ ఎఫ్,ఎంఆర్పిఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మహాజన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ పోస్ట్ మాస్టర్,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్దత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం చాలా కీలక దశకు చేరిందని అన్నారు. దేశ ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ గారి మీద నమ్మకం ఉన్నదని, కోర్టు ప్రక్రియను పూర్తి చేసుకొని వర్గీకరణ అతి త్వరలో జరగడం ఖాయమని అన్నారు.30 ఏళ్లుగా మాదిగల, ఉపకులాల హక్కుల కోసం పోరాడు తూనే,సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో పోరాడు తూ సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర ఎంఆర్పిఎస్కే ఉన్నదని,ఆపోరాట ఆవశ్యకతను వివరిస్తూ మందకృష్ణన్న నాయకత్వంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ సమయంలో జాతి భవిష్యత్తు కోసం మాదిగలంతా ఏకమై ఉద్యమం వైపు కదలాలని అన్నారు.పోరాటంలో వీరులుగా ముందుకు సాగుతున్న మాదిగ బిడ్డలు రాజకీయ శక్తిగా ఎదగడా నికి చైతన్యం పెంచుకోవాలని అన్నారు.నెలరోజుల పాటు ఎమ్మార్పీఎస్ మరి యు అన్ని అనుబంధ విభాగాలు కమిటీలను నిర్మాణం చేయాలని,మహాజన సోషలిస్టు పార్టీని, సుశక్తులైన జాతి యువతను ఎమ్మార్పీఎస్‌లో,విద్యార్థినీ, మహిళా,ఉద్యోగ, మేధావి వర్గాలను ఏకం చేసి అనుబంధ విభాగాలను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలన్నారు. జాతి యావత్తును మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి అండగా సైన్యంలా నిలబడేలా సిద్ధం చేసేందుకు శక్తి వంచన లేకుండా శ్రమించాలని అన్నారు.పని విభజన చేసుకొని వనపర్తి జిల్లా ముందు వరుసలో ఉండేలా, విభాగాలను కలుపుకొని నాయకులందరూ సమిష్టిగా సమన్వ యంతో శ్రమిం చాలన్నారు.మం ద కృష్ణ మాదిగ సందేశాన్ని వివ రించి,సర్క్యు లర్ వినిపించి,పని విధానంపై పలు సూచనలు విన్నవిస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశు రాముడు, గోపాల్పేట మండల సీనియర్ నాయకులు గట్టు స్వామి, చిన్నంబావి మండల అధ్యక్షులు దేవాని రమేష్ మాదిగ,ఘణపురం మండల అధ్యక్షులు గౌరీ పాగ లక్ష్మణ్ మాదిగ, ఆత్మకూరు మండల కన్వీనర్ దండు శ్రీనివాసులు మాదిగ, పెబ్బరు మండల నాయకులు కొమ్ము గోపాల్ మాదిగ, ఆత్మకూరు మండల కో కన్వీనర్ రేవల్లి కృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్యామ్,మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా నాయకులు రవి ప్రసాద్,దండు శివ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
శనివారం డిసెంబర్ 16, 2023 www.navatelangana.com
3

వై ఆర్‌ఆర్ కాంప్లెక్స్ నిర్మాణంలో అక్రమాలపై ఫిర్యాదు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని మహబూబ్నగర్ చౌరస్తాలో నిర్మించిన వై ఆర్ ఆర్ షాపింగ్ మాల్ నిర్మాణంలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని కోరుతూ మునిసిపాలిటీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కమిషనర్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యం కుటుంబ సభ్యులు నిర్మించిన షాపింగ్ మాల్ కు సంబంధించి వివరాలన్నీ ఇవ్వాలని రాతపూర్వకంగా కోరారు. భవన నిర్మాణానికి ఎప్పుడు అనుమతులు తీసుకున్నారు, ఎప్పుడు నిర్మాణం పూర్తయింది ఇప్పటివరకు ఎంత టాక్స్ కట్టారు, కాంప్లెక్స్ లో ఎన్ని కమర్షియల్ దుకాణాలు ఉన్నాయి, నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి పై ఆక్రమించిన రహదారి విషయం తదితర అంశాలపై రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్లు గోరేటి శ్రీనివాసులు, గోపిరెడ్డి లక్ష్మి, హరూప్లీ హనుమా నాయక్, షేక్ ఎజాస్, తదితరులు వినతి పత్రం అందజేశారు.

అచ్చంపేట ప్రజాభవన్ లోకి ఎమ్మెల్యే దంపతుల నూతన ప్రవేశం



నవతెలంగాణ- అచ్చంపేట

అధికారిక ప్రజా భవన్ లోకి స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ , సతీమణి డా.అనురాధ జెడ్పీటీసీ శుక్రవారం నూతన ప్రవేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ బదులుగా ప్రజాభవన్ గా నామకరణం చేశారు.ప్రత్యేక హెూమం, పూజలు వేద పండితులు మంత్రోత్సవంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదంతో అచ్చంపేట నియోజకవర్గం అన్ని రకాల అభివృద్ధి చెందాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ ప్రజాభవన్ నుంచి ప్రజలకు సుపరిపాలన అందించాలని వేద పండితులు దీవెనలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఎమ్మెల్యే దంపతులకు లకు శుభాకాంక్షలు తెలిపారు.

హుండీ ఆదాయం..23 లక్షల 27 వేల 920.

- అంజన్న ఆలయంలో ఆదాయం ఫుల్ అభివృద్ధి నిల్.
- లక్షకి పైగా పాడుచేసిన ఎలుక రాజులు.
- ఆలయ నిర్వహణ సరిగా లేదంటున్న భక్తులు



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండ పేట దేవాలయంలో హుండీ ఆదాయం 23లక్షల 27వేల 920 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వినాదరి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది, గ్రామాల భక్తుల సమక్షంలో లెక్కించగా 23లక్షల 27వేల 920 రూపాయలు వచ్చినట్లు ఈఓ తెలిపారు.

లక్షకి పైగా పాడైన హుండీ ఆదాయం..



అభయాంజనేయ స్వామి ఆలయానికి ఆదాయం ఫుల్ గా ఉన్న అభివృద్ధి మాత్రం నిల్ గా ఉందని ఆంజనేయ స్వామి భక్తులు వాపోయారు. దేవాలయ ఈవో మరియు సిబ్బంది నిర్వహణ సక్రమంగా లేని కారణంగా ఆలయ ప్రాంగణం గాని, హుండీ ఆదాయం ఎలుకలు కొట్టడం గానీ జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు. హుండీ ఆదాయం భద్రం చేయలేని ఆలయ ఈవో సిబ్బంది ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని పలువురు భక్తులు వాపోతున్నారు. ఆలయ హుండీ డబ్బులు భద్రపరచలేని ఆలయ సిబ్బంది ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో.. పరిశుభ్రంగా ఉంచడంలో విఫలమయ్యారని పలు గ్రామాల భక్తులు విమర్శిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పరిసర గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, భక్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి నాగర్‌కర్నూల్ లోక్‌సభ బరిలో సతీష్ మాదిగ?

నవతెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



బీజేపీ నుండి అచ్చంపేట నియోజకవర్గం ఎంఎల్ఏగా పోటీ చేసి ఓడిపోయిన దేవని సతీష్ మాదిగ రాబోయే లోక్‌సభ ఎన్నికలో నాగర్‌కర్నూల్ నుండి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలిసింది. ఆయన గత కొన్నేండ్లుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దళితుల సమస్యలపై పోరాడుతున్నారని, ఆయనకు టికెట్టు ఇవ్వాలని సతీష్ మాదిగ అనుచరులు బీజేపీ అధిష్టానాన్ని కోరినట్టు తెలిసింది. ఆయనకు టికెట్టు ఇస్తే గెలిచే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. సతీష్‌మాదిగ నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన వ్యక్తి కావటం వల్ల నాన్‌లోకల్ సమస్య కూడా ఉండదని అంటున్నారు. ప్రస్తుత ఎంపి పోతగంటి రాములు బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉంటారా.. లేదా అన్నది స్పష్టత లేదు, కాంగ్రెస్ నుండి మల్లు రవి ఉన్నారు. మాజీ ఎంపి మంద జగన్నాథం కూడా టికెట్టు ఆశిస్తున్నట్టు తెలిపారు. గత ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేసిన బంగారు శృతి ఈ సారి కూడా టికెట్టు పట్టుబడుతున్నారని తెలుస్తోంది.

ఎస్సీ వర్గీకరణ సాధనకై చలో ఢిల్లీ

- మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు పోలే రాజు

నవ తెలంగాణ - వెల్దండ



ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 18, 19 తేదీలలో చలో ఢిల్లీ నిర్వహించబోతున్నట్లు మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షులు పొలే రాజు శుక్రవారం నవ తెలంగాణ తో తెలిపారు. ఈ సందర్భంగా పోలే రాజు మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా దాని ఊసే లేకుండా పోయిందని ఆయన అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ పిడమర్తి రవి నేతృత్వంలో పెద్ద ఎత్తున నాగర్ కర్నూల్ జిల్లా నుంచి తరలి రావాలని పిలుపునిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ జరిగే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

26న నాయిబ్రాహ్మణ జిల్లా సంఘం ఎన్నికలు

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు ఈ నెల 26న మంగళవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా నాయి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా సంఘం ఎన్నికలు ఈనెల 26 న మంగళవారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామస్వామి దేవాలయం దగ్గర ఉన్న నాయి బ్రాహ్మణ సంఘ భవనం నందు ఎన్నికలు నిర్వాహించడం జరుగుతోందని తెలుపారు.

కావున జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షుడు కార్యదర్శి హాజరు కావాలని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి సేవ చేయాలనుకునే వారు ఎవరైనా. ఈఎన్నికల్లో పాల్గొనవచ్చునని సూచించారు.ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య 9492765358కి ఫోన్ చెయగలరని తెలిపారు

రేవంత్ రెడ్డి రాకతో

కల్వకుర్తి రూపురేఖలు మారనున్నాయా.!

- నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు చర్యలు
- వంగూరు మండలంలో ఫుడ్ ప్రాసెస్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి రాజకీయ అరెంగ్రీటం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. 2006లో టిఆర్ఎస్ ద్వారా కల్వకుర్తిలో క్రియాశీల రాజకీయాలు ప్రారంభించారు. ఆ తర్వాత మిడ్జిల్ జెడ్పిటిసిగా, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆయన 2009లో కొడంగల్ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రాష్ట్ర రాజకీయాలలో ఒక వెలుగు వెలిగిన రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోని కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. కందుకూర్ మండలంలో ఉన్న ఫార్మాసిటీని అక్కడి నుంచి తరలించి నియోజకవర్గానికి 20 కిలోమీటర్ల దూరంలో ఫార్మసిటి ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.అదేవిధంగా రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి సమీపంలో ఫుడ్ ప్రాసెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకున్నట్లు సమాచారం. 2009లో కొడంగల్ ఎమ్మెల్యేగా





గెలుపొందిన అనంతరం ఆ నియోజకవర్గాన్ని రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన విజయం అందరికీ తెలిసిందే సొంత ప్రాంతం సైతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇప్పటికే అచ్చంపేట తో పాటు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తగిన ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. గతంలో ఇప్పటి వరకు ఉత్తర తెలంగాణకు చెందిన నాయకులు ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దక్షిణ తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో దక్షిణ తెలంగాణ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా పాలనపై పట్టు సాధించేందుకు రేవంత్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. రేవంత్ సీఎం కావడంతో అభివృద్ధిపై ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

విద్య ప్రమాణాలు పెంచేలా పర్యవేక్షణాలు చేస్తాం

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల ప్రగతిని కలెక్టర్లు సమీక్షించాలి
- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సమర్థవంతచి అమలు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచేలా కార్యక్రమాలను విజయ వంతంగా కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన తో కలిసి జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు డిఈవోలతో తొలిమెట్టు ఉన్నతి కార్యక్ర మాల లక్ష్యం, అమలుపై ఆమె సమీక్ష నిర్వహి ంచారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొం దించేందుకు రూపొందించిన ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాల అమలు పర్యవేక్షణను ఎలా నిర్వహించాలి అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా ఆమె కలెక్టర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ..పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేందుకు, విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెంపొందించి, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తో పాటు ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పర్యవేక్షించి విద్య ప్రమాణాల పెంపుకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయుల బోధన అభ్యసన సామాగ్రిని తరగతి గదిలో అమలు చేసేలా అన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి మూడోవ శనివారం నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాలను విధిగా నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను మరింతగా పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోం దన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేందుకు గత విద్యాసంవత్సరంలో మౌలిక అభ్యసన, గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని 'తొలిమెట్టు' పేరిట కార్యక్రమం అమలు చేయగా కొంతవరకు సంతృప్తికరమైన ఫలితాలిచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనూ కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కోసం 'అభ్యసన అభివృద్ధి కార్యక్రమం' (లిప్)ను 'ఉన్నతి' పేరిట నిర్వహించే కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణతో పాటు సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈనెల 12వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో కొనసాగే తొలిమెట్టు ఉన్నతి లక్ష్య కార్యక్రమాల అమలు తీరుతినులపై పాఠశాల లను తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించనున్నట్లు ఆమె తెలిపారు. అన్ని పాఠశాలలో అమలు చేసే పాఠశాల లైబ్రరీలను సమర్థవంతంగా అమలు చేసి నిర్వహి ంచేలా కృషి చేయాలన్నారు.పాఠశాలల పర్యవేక్షణను కలెక్టర్లు డీఈవోలు పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనను చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతి మాసం తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్యం అమలుతోపాటు ఫలితాలపై సమీక్షించాలని ఆమె కోరారు.విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ గోవిందరాజులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్పుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడికి కలెక్టర్ ఉదయ్ అభినందనలు



నవతెలంగాణ - కంద నూలు

నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు పెన్సిల్‌తో గీసిన చిత్రపటాన్ని అచ్చంపేట వాసి ప్రముఖ చిత్రకారుడు గిద్దే కృష్ణ శుక్రవారం కలెక్టరేట్లో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృష్ణను అభినందించారు. ఆయన చిత్రాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆఫీసులో అవసరమైన చోట్ల కృష్ణతో పెయింటింగ్ వేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, అకాడమిక్ అధికారి షర్ఫుద్దీన్, చిత్రకారులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు నీరు..

పట్టించుకోని అధికారులు..



నవ తెలంగాణ- అచ్చంపేట

పట్టణంలో 9వ వార్డు పాత రిజిస్ట్రేషన్ కార్యలయం ముందు ఉన్న రోడ్డుపై మురుగు పారుతుందని, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. డ్రైనేజీలు మరమ్మతు చేయడంలో మున్సి పల్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. కాలువ మురుగు రోడ్డుపై పారి బాటసారులకు, వాహన దారులకు రాకపోకలకు ఇబ్బం దిగా మారిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గమ నించి మున్సిపల్ అధికారులు డ్రైనేజికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

విద్యుత్ సిబ్బంది ఇష్టారాజ్యం..

- బిల్లు కట్టకపోతే విద్యుత్ లైన్ కట్‌చేస్తాం.
- టైం ఇవ్వమంటే ఇవ్వమంటున్న విద్యుత్ అధికారులు.
- విద్యుత్ అధికారులకు, ప్రజలకు గొడవ



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని కోరుకొండ పేట గ్రామంలో విద్యుత్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉరుకొండ పేట గ్రామానికి విద్యుత్ బిల్లుల బకాయిలు వసూలు చేసేందుకు వచ్చిన విద్యుత్ అధికారులు బిల్లులు కట్టకపోతే విద్యుత్ లైన్ కట్ చేస్తామని చెప్పడంతో అధికారులకు ప్రజలకు మధ్య చిన్నపాటి గొడవ ప్రారంభమైంది. విద్యుత్ బిల్లు వెంటనే తప్పనిసరి కట్టాలని లేని పక్షంలో విద్యుత్ లైన్ కట్ చేస్తామని అధికారులు తేల్చి చెప్పడంతో.. మాకు టైం కావాలని గ్రామస్తులు ప్రశ్నించారు. విద్యుత్ బిల్ కట్టుతారా లేదా విద్యుత్ లైన్ కట్ చేయాలా అని విద్యుత్ జిల్లా మరియు మండల అధికారులు నిలదీశారు. దీంతో విద్యుత్ అధికారులకు.. గ్రామస్తుల మధ్య చిన్నపాటి గొడవ మొదలైంది. గ్రామస్తులు బిల్లు కట్టడంతో సమస్య సద్దు మనిగింది. ఏది ఏమైనా విద్యుత్ శాఖ అధికారులు ఇస్తారాజ్యంగా వ్యవరిస్తున్నారని.. బిల్లుల విషయంలో ప్రజలను వేధిస్తున్నారని ఊరుకొండ పేట గ్రామస్తులు వాపోయారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రమణి, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు స్వాతి, సదానందం, లైన్ మెన్ లు రాములు, రాజు, జూనియర్ లైన్మెన్ పురుషోత్తం, వాల్యా నాయక్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నారాయణ రెడ్డిని ఘన సన్మానం



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు గున్నేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి నీ కలిసి శాలువా కప్పి పూలమా లలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు...రాచూర్ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంగాధారి రమేష్,నవీన్ , సురేందర్ , వెంకటయ్య, కృష్ణమాచారి ,రమేష్, ప్రహ్లాద్,కృష్ణ,శ్రీశైలం, జగదీశ్వర్ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్



నవతెలంగాణ-తెలకపల్లి

ఈనెల 18న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న నేపథ్యంతో రవాణా రంగం పై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులంతా ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును తమ మేనిఫెస్టోలో ప్రకటించిన వాగ్దానలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్ల అందరిని ప్రభుత్వం గుర్తించి అందరిని అన్ని రకాలుగా ఉపాధి చూపించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్ తో పాటు నాయకులు శాంతయ్య రమేష్ శివ నాగరాజు శీను శ్యామలయ్య, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అదిష్టానం అవకాశమిస్తే ఎంపీగా పోటీ చేస్తా

నవ తెలంగాణ- కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేస్తానని పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు పార్టీలో సముచిత స్థానం కల్పించిందని ఆయన అన్నారు. 2008 నుంచి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ వెనుకడుగు వేయకుండా పార్టీ కోసం పనిచేయడం జరిగిందని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా వివిధ సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమం తో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. అధిష్టానం అధిష్టానం నా సేవలను గుర్తించి అవకాశం ఇవ్వాలని కోరారు. విలేకర్ల సమావేశంలో నాయకులు నారాయణ, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



17 న ఉచిత వైద్య శిబిరం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట పట్టణంలోని అశోక్ నగర్‌లో గల ఫిర్దౌస్ మజీద్ దగ్గర డిసెంబర్ 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఫిర్దౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 55 ఏళ్ళు పైబడిన వారు మధుమేహం వారు మోకాళ్ల కీళ్ల నొప్పులకు ఉచితంగా ఇంజెక్షన్లు, మందులు అందజేస్తున్నట్లు తెలిపారు ఈ శిబిరంలో అమెరికా లో ఉన్న డా. బదర్ మహమ్మద్ జహీర్ పాల్గొంటున్నట్లు తెలియజేశారు. ఈ శిబిరం ద్వారా సామాన్య ప్రజలకు ఉచితంగా వైద్యం సహాయం అందుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9703383351ను సంప్రదించగలరు.

కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ



నారాయణపేట టౌన్;జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా బృందం కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతు గతంలో డిపిఆర్ఓ కార్యాలయ ము కలెక్టరేట్ ఆవరణలో ఉండేదని ఆ కార్యాలయాన్ని అక్కడి నుండి వేరే దగ్గరకు తరలించారని కాబట్టి విలేకరులకు సమాచారం సేకరించ"డంలో ఇబ్బంది ఎదురవుతుందని కలెక్టర్ కు విన్నవించారు.కలెక్టరేట్ సముదాయంలోనే విలేకరులకు మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పందిస్తూ కలెక్టరేట్ ఆవరణలోనే మీడియా పాయింట్ ఏర్పాటు దిశగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుబాయ్ వెంకట్రాములు, కే. నారాయణ రెడ్డి,రఘు గనప, ఎస్. శ్రీనివాస్, సురేష్, తఖీ, అంబాదాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

బంజారా భవన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి:

- అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

బంజారా భవన్ నిర్మాణ పనులు, రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారులతో బంజారా భవన్ నిర్మాణ పనులు ఇతర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతు బంజారా భవన్ పనులు ఎంత మేరకు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన మద్దూరు, కోస్గి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. టెండర్ అగ్రిమెంట్ పనులు ఉంటే త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్ ఏ

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సంబంధించిన అధికారులను ఆదేశించారు. తోలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాల అమలు పై శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ స్కూల్ ఎడ్యుకేషన్ సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతు రాష్ట్రంలో ప్రాథమిక దశలో 75 శాతం మంది విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా ప్రమాణాలు ఉండటం లేదని తొలిమెట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించామని అన్నారు. మెట్టు కార్యక్రమం ద్వారా మొదటి సంవత్సరం మంచి ఫలితాలు వచ్చాయని, పూర్తిగా కొనసాగిస్తూ మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం, చిన్న చిన్న వ్యాసాలు చదవడం, బేసిక్ మాథ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. జిల్లాలో ప్రాథమిక విద్యార్థుల విద్యా ప్రమాణాలు పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ను పరిక్షించి యాప్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో ప్రత్యేకంగా రిడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్, గ్రంథాలయాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తొలిమెట్టు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందుకుంటే ఉన్నత తరగతులలో మరిన్ని ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, వీటి నివారణకు చిన్నవయసులోనే ప్రత్యేక శ్రద్ధ కనబరచాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించామని,వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి సంపూర్ణంగా విద్యార్థులకు వివరించేందుకు ఉన్నత కార్యక్రమం తోడ్పడుతుందని, దీనికోసం ప్రత్యేకంగా విద్యార్థులకు వర్క్ బుక్ టీచర్లకు హ్యాండ్ బుక్కులు కేటాయించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2 వేల ఉన్నత పాఠశాలల్లో 8,9,10వ తరగతులలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ప్రారంభించామని, జనవరి మొదటి వారం నాటికి పూర్తిస్థాయిలో ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.ప్రైవేటు పాఠశా లల కంటే మన ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాప్రమాణాలు, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. లిఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రాథమిక విద్యా ప్రమాణాలో విప్లవాత్మక మార్పులు సాధించాలని విద్యాశాఖ కార్యదర్శి ఆకాంక్షించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతు

గత సంవత్సర వ్యాప్తంగా మంచి ఫలితాలు సాధించిన విద్యా బోధన పద్ధతి తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఘని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈ కేవైస్ కోసం బారులు





నవ తెలంగాణ - ఉండవెల్లి

గ్యాస్ వినియోదారులు ఈ కేవై చేసుకునేందుకు గ్యాస్ ఏజెన్సీ దగ్గర క్యూ కట్టారు.గత రెండు రోజుల నుంచి పని పాటలో వదులుకొని రూపాయలు 500 సిలిండర్ తీసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వ అమలుప రుస్తున్న మహాలక్ష్మి పథకం స్కీం అర్హతకు పి కేవైసీ తప్పనిసరి అని వినియో దారులు తప్పనిసరిగా చేయిం చుకుంటున్నారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు క్యూలో ఉండి గ్యాస్ పాస్ పుస్తకాన్ని సరిచేసుకుంటూ సమస్య లేకుండా చూసుకునేందుకు బారులు కట్టారు.అల్లంపూర్ నియోజకవర్గంలో చౌరస్తా గ్యాస్ ఏజెన్సీ ద్వారా 26 వేల కస్టమర్లు కనెక్షన్లు ఉన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.గ్యాస్ కోసం వచ్చిన వినియోగాలు జనాల మధ్యన ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఇప్పటికైనా సంబంధి అధికారుల స్పందించి పీకేవైసీ తప్పనిసరి ఉండాలా లేదా అనేది తేల్చాల్సిన పరిస్థితి ఉన్నదని అధికారులను వినియోగదారులు కోరుతున్నారు.

గంజాయి తరలిస్తున ముఠా అరెస్టు

- మొయినాబాద్ పోలీసులు, నార్కోటిక్ సిబ్బంది జాయింట్ ఆపరేషన్
- రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-మొయినాబాద్

ఒరిస్సా రాష్ట్రం నుంచి నగరంలోని దూల్‌పేటకు భారీగా గంజాయి తరలిస్తుండగా మొయినాబాద్ పోలీసులు నార్కోటిక్ సిబ్బందితో కలిసి గంజాయి తరలిస్తున్న ఇద్దరినీ అరెస్ట చేయగా, మరో నలుగురు పరారీలో ఉన్నారనీ రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసిస్టెంట్ డీసీపీ రష్మి పెరుమాళ్, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏపీ రంగాతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి నగరంలోని దూలిపేటకు గంజాయి తరలిస్తున్న ముఠాను మొయినాబాద్ పోలీసులు నార్కోటిక్ పోలీసు సిబ్బందితో కలిసి గంజాయి ముఠాను మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సురంగల్ గ్రామ పరిధిలోగల ఏఎంఆర్ వెంచర్‌లో అదుపులోకి తీసుకున్నట్టు డీసీపీ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మొయినాబాద్ పోలీసులకు అందిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఐదు గంటలకు సురంగల్ పరిధిలోని ఏఎంఆర్ వెంచర్‌లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటివద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో వారు పోలీసులను చూసి భయపడి పరుగులు తీయడంతో సిబ్బంది వారిని వెంటబడి పట్టుకున్నారు. అందులో ఒకరు బావర్‌ఖాన్ తోపాటు నితీష్ సింగ్ ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ, మిగతా నలుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని మనోజ్ వద్ద ఈనెల 13వ తేదీన రెండు కేజీల చొప్పున ఉన్న 50 ప్యాకెట్లు (సుమారు 100 కిలోలు)కారులో తరలించినట్టు తెలిపారు. దూల్‌పేటకు చెందిన సునీల్ సింగ్‌కు సమాచారం ఇవ్వగా నితీష్ సింగ్‌కు గంజాయి పాకెట్లు ఇవ్వాలని కోరగా అక్కడే ఉన్న కారుతో పాటు స్కూటీపై ఉన్న నితీష్ సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.100 కిలోల గంజాయితో పాటు తెలుపు రంగు షిఫ్ట్ కారు నెంబర్ టీఎస్ 35ఈ 5279. డియో స్కూటీ నెంబర్ టీఎస్ 07 జీఎస్ 5749. రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం గంజాయి తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేయగా, నలుగురు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. వీరికి పాత కేసులతో ఏమైనా సంబంధం ఉందా అనే విషయాలపై కూడా ఆరా తీసి అవసరమైతే పిడి ఆక్ట్ కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, అర్ఐ చెంద్రమోహన్, ఎస్ఐలు కిషన్‌సింగ్, రాంచందర్, హెడ్ కానిస్టేబుల్ దేవిసింగ్, వినోద్ కుమార్, కానిస్టేబుల్ రాజు, నర్సింహ సత్తయ్య, తదితరులు ఉన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి మాట్లాడుతు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెండింగ్ చాలన్లు ఉన్నవారిని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి పోలీసులు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడు సజావుగా తమ ఇళ్లకు చేరుకుంటారని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఎడల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వాహన దారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదలు జరిగే అవకాశం ఉందని అన్నారు. కావున మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా వేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా ఆక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోవడం జరిగే అవకాశం ఉందని కాబట్టి మద్యపానం సేవించరాదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనానికి నెంబర్ ప్లేట్లు కచ్చితంగా ఉండాలని నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల చాలా దొంగతనాలు అయ్యే అవకాశం ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.





డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని,

వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెనని తెలిపారు. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని అన్నారు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని సూచించారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని,రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, మధు, దేవేందర్, వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు: ఏఎస్ఐ శ్రీ దేవి

- ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ IPS ఆదేశాల మేరకు





నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రం లోని మణికంఠ కళాశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతు విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలలో, కాలేజీలలో, బస్టాప్ లలో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది, చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని, సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలని, విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, లెక్చరర్స్, విద్యార్థులు, షి టీం పోలీసులు సమిన, లయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో బోధన జరగాలి

- సెక్టోరియల్ జిల్లా అధికారి శ్రీనివాస్



నవ తెలంగాణ -ఊట్కూర్

ఆహ్లాదాకర వాతావరణం లో బోధనలు జరగాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పులిమామిడి బిజ్వార్ గ్రామాలలోని ఎంపిపిఎస్ జడ్పీహెచ్ఎస్ ఊట్కూర్ లోని జడ్పీహెచ్ఎస్ బాలుర బాలికల పాఠశాలలు సిపిఎస్ పాఠశాల ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు వాని ప్రగతిని అంశాలపై శ్రద్ధ చూపాలన్నారు.ఎఫ్ ఎల్ ఎన్ అమలులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని, వారు తప్పనిసరిగా రోజూ రెండు పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ అమలు కై చేపట్టిన పద్ధతుల గురించి సవిస్తరంగా మానిటరింగ్ చేయాలన్నారు. ఆయా వివరాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఆప్ లో నమోదు చేయాలన్నారు..ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధన, వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న టీచేర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎఫ్ ఎల్ ఎన్ అమలుకై ఆరు రాజీలేని సూత్రాలను తప్పనిసరిగా అమలుపం చాలన్నారు..ఉన్నతి అమలులో కూడా ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలన్నారు.ఉపాధ్యాయుల డైరీ, ప్రాక్టీస్ కోసం పూర్తి సమయం ఇవ్వడం, లైబ్రరీ వినియోగం జరగాలన్నారు.పదవ తరగతి విద్యార్థులకు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు, రోజూ వారీ స్పెషల్ క్లాసులను, ప్రాక్టీసు టెస్టులు బాధ్యతగా పూర్తి సమయం నిర్వయించాలన్నారు. ఉపాధ్యాయులు తరగతివారీగా విద్యార్థుల ప్రగతిని ఆప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేగా లేకున్నా అందరికి అండగా ఉంటా

- కంటతడి పెట్టిన నాయకులు..కార్యకర్తలు
- ధైర్యానిచ్చిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి...

నవతెలంగాణ - మదనాపురం

అందరిలో మధ్యలో ఎమ్మెల్యేగా లేకున్నా అండగా నిలుస్తానని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని క్యూఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నాడు సమావేశానికి విచ్చేసిన ఆయనను చూసి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కంట తడి పెట్టి బోరున ఏడ్చారు.ఎవరూ అధైర్యపడోద్దని అందరూ ధైర్యంగా ముందుకు సాగాలని సముదాయించారు.కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత స్వల్ప మెజారిటీతో ఒడిపోయామని,ఇక నుండి ఆ తప్పు జరగకుండా జాగ్రత్త పడదామని సూచించారు. ఎమ్మెల్యే పదవి తప్పా, అన్ని పదవులలో మనవాళ్ళే ఉన్నారని రానున్న ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధం కావాలన్నారు. పదవి లేకపోయిన సరే కేసీఆర్ నాయకత్వంలో కార్యకర్తల మధ్యనే ఉంటానన్నారు.ప్రస్తుత సమయంలో ఉద్యమ స్పూర్తి చాలా అవసరమని గుర్తు చేశారు.జరిగిన నష్టాన్ని భవిష్యత్తులో రానివ్వకుండా సరిచేసుకుందామని వెల్లడించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపిపి గుంత మౌనిక, మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్, సీడీసి చైర్మన్ చెన్న కేశవ రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



మధుయాష్కిగౌడ్ జన్మదినం సందర్భంగా

రోగులకు, విద్యార్థులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-యాచారం

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు ఆంగోతు వెంకటేష్, మండల పరిధిలోని తక్కళ్లపల్లి తండా దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో స్వాములకు పండ్లు అందజేశారు. అనంతరం సెయింట్‌గ్రిగోరియస్ స్కూల్లో విద్యార్థులకు పనులను పంచుతూ చిన్నతనం నుంచే భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

సార్లరావులపల్లి సర్పంచ్ జరుపుల రజిత ప్రవీణ్ నాయక్ తమ్ముడు జరుపుల శ్రీనివాస్ కూతురు, కొడుకు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆ గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై చిన్నారులను దీవించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య బి. వెంకటేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీ రద్దు చేశారు

ఆ భూమి రైతులకు ఇస్తారా..?

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కందుకూరు ఫార్మాసిటీ రద్దు చేశారు. రైతుల ఇచ్చిన భూములను తిరిగి రైతులకు ఇస్తారా అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం కందుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్టు తెలిపారు. రైతుల వద్ద సేకరించిన పొలాలను తిరిగి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు మాట తప్పి, ఫార్మాసిటీ స్థానంలో మెగాసిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడం కాదా అని అన్నారు. మెగాసిటీ టౌన్‌షిప్ పేరుతో కాంగ్రెస్ ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపిందని ఆరోపించారు. ఫార్మసిటీ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించేవని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకునే బదులు, రైతుల పొలాలు రైతులకు ఇచ్చే విధంగా కృషి చేయాలని చెప్పారు. రైతులకు న్యాయం చేయని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య యువజన విభాగం నాయకుడు బొక్క దీక్షిత్ రెడ్డి, పాల్గొన్నారు.

ఇతర సాకులతో రైతుబంధు ఆపొద్దు

- 5 ఎకరాలు లేదా 10 ఎకరాలు లోపు ఉన్న వారికేనా ప్రభుత్వం తేల్చాలి
- నోముల మాజీ ఉపసర్పంచ్ చింతక్రింది చక్రపాణి

నవతెలంగాణ-మంచాల



ఇతర సాకులతో రైతులకు రైతుబంధు ఆపొద్దనీ, ఐదెకరాలా లేదా పదిఎకరాల లోపు ఉన్న వారికా అనే విషయంపై తేల్చి, రైతులకు రైతుబంధు డబ్బులు వెంటనే ఇవ్వాలని నోముల మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత గ్రామ పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు చింతక్రింది చక్రపాణి ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని కోరారు. శుక్ర వారం మండల పరిధిలోని నోముల గ్రామంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగం ఉందా, బ్యాంకుల్లో ఎన్ని డబ్బులు ఉన్నాయి, ఇన్‌కం ట్యాక్స్ ఎంత కడుతున్నారనీ చూసి, వారికి రైతుబంధు ఆపొద్దని కోరారు. రైతా , కాదా గుర్తించి ఒక్క గుంట నుంచి 5 ఎకరాలు లోపు ఉన్న వారికా లేదా 10 ఎకరాల లోపు ఉన్న వారికా అని కటాఫ్ చేసి రైతుబంధు డబ్బులు వెంటనే వేయాలని కోరారు.


పర్వేదలో ప్రత్యేక పూజలు, హెూమాలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పరివేద గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయాల వద్ద హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ దంపతులు, ఎంపీటీసీ వెంకటరెడ్డి దంపతులు తదితరులు హెూమాల్లో పాల్గొన్నారు. అనంతరం పురోహితుల వేద పండితుల మధ్య మంత్రోత్సవ కార్యక్రమాల తోపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఎల్లమ్మ పోచమ్మ తల్లి ఆలయాలు నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహెూత్సవ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్ని, పండగులా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ మహెూత్సవాల్లో అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. మూడవ రోజు ఆదివారం బోనాల జాతర మహెూత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహమ్మాయిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలోని శ్రీమహమ్మాయిదేవి ఆలయంలో శుక్రవారం పాతూరి జయమ్మ శర్వందగౌడ్, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న అయ్యప్పస్వాములకు బిక్షపెట్టి, భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీనివాస్, ధనరాజ్, పాతూరి కల్యాణ్, రాము, భక్తులు పాల్గొన్నారు.



అక్రమంగా మట్టి తవ్వకాలు

- చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూముల్లో రాత్రి వేళలో మట్టి తవ్వకాలు
- మట్టి తవ్వకాలు నిలిపివేయాలని గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-కందుకూరు



వివిధ గ్రామాల్లో ఎర్రమట్టి, నల్ల మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అసైన్డ్ భూముల్లో రాత్రి వేళలో జేసీబీలతో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. రాత్రి 11 గంటల తర్వాత వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో, ఐదారు ఫీట్ల లోతు గుంతలు తీసి ఆ మట్టిని టిప్పర్లలో నింపి, ఒక్కొక్క టిప్పర్ మట్టిని సుమారుగా రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకూ అమ్ము కుంటున్నారు. రాత్రి అయిందంటే చాలు, అక్ర మార్కులకు మూడు పువ్వులు ఆరు కాయలు లాగా దందా నిర్వహిస్తున్నారు. నేదునూరు, తిమ్మాపురం, పులిమామిడి, కొత్తూరు, మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు, కొలను గూడ, గూడూరు, మాదాపురం, బేగంపేట, కడ్తాల్ మండల రావి చెట్టు, మాదారం, తదితర గ్రామాలలో అక్రమార్కులు మట్టి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. నల్ల మట్టిని ఇటికలు తయారు చేసే యజమానికీ అమ్ముతున్నారు. అక్ర మార్కులను పట్టుకుని శిక్షించాల్సిన రెవెన్యూ సిబ్బంది తమకు ఎందుకులే అన్నట్టు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మట్టి కొడుతున్నారని రెవెన్యూ సిబ్బందికి , పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదు దారుల ఫోన్ నెంబర్లతో సహా అడ్రస్సును అక్రమట్టి కాంట్రాక్టు దారులకు చేరవేస్తున్నారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా, ఎందుకు పట్టించుకోవడం లేదనీ అధికారులు మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎర్ర మట్టిని హైదరాబాద్, నర్సరీలకు తరలిస్తున్నారు. పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ప్రభుత్వ భూములలో మట్టి తవ్వ కాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు అనసూయ (సీతక్క)ను నగరంలో కలిసి శాలువతో ఘనంగా సత్కరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లుగా దొరలపాలనలో దోపిడీకి గురైన చేవెళ్ల వెనుకబాటు తనాన్ని మంత్రి సీతక్కకు కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్ వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదనీ, సమస్యల గురించి గత పాలకుల చేతిలో నలిగిన చేవెళ్ల అభివృద్ధిని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తామన్నారు. అందుకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ముఖ్యంగా చేవెళ్ల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు, గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన నేపథ్యంలో తన శాఖల నుంచి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పెంటరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు సేవచేయడంలోనే సంతృప్తి

- గ్రామస్తులకు సేవ చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తా
- సొంత నిధులతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు
- రూ.10 లక్షలతో అండర్ డ్రయినేజీ నిర్మాణ పనులు పూర్తి
- ఇవేకాక గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు
- పంచాయతీకి అనుబంధ గ్రామాల్లో జరిగే పెండ్లీలకు ఐదు సెట్లా వంట సామాగ్రి అందజేత
- దాత గొడుగు వసంతయాదయ్య
- 17న మండలంలో మేధా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు





నవతెలంగాణ-మొయినాబాద్

పదవులు ఉంటేనే ప్రజా సేవ చేస్తామనే తత్వం కాకుండా ప్రజాసేవాలో సంతృప్తి వెతుకుతూ, నిస్వార్థంతో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు గొడుగు వసంత యాదయ్య. గ్రామంలో తన సొంత డబ్బులు సుమారు రూ. 10 లక్షలతో అండర్ డ్రయినేజీ పనులు, బీద కుటుంబీకుల వివాహాలకు పుస్తే మెట్టెలు, ఆస్పత్రిలో ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం, దహన సంస్కారాలకు ఆర్థిక తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసి, అందరి మన్ననలు పొందు తున్నారు వసంత యాదయ్య. అంతేకాకుండా గ్రామంలో జరిగే అయ్యప్ప మహా పడిపూజ, హనుమాన్ జయంతి, వినాయక మహెూత్సవాలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడంలో తనకేంతో సంతృప్తినిస్తుందన్నారు. అలాగే గ్రామంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు అనేక క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి బహుమానాలను అందజేయడం , క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇవేకాక గ్రామంలో ప్రారంభం మొదలుకుని అనుబంధ గ్రామాల్లో సాయంత్రం సమయంలో యువత, వృద్ధులు కూర్చునేందుకు అనువుగా రూ.80 వేలతో 25 సిమెంటు కుర్చీలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఉద్దేశంతో పారిశుధ్యమైన ఉచిత తాగునీటిని ప్రతి ఇంటికీ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇలా పదవిలో లేకున్నా స్వచ్ఛందంగా గ్రామస్తులపైన ప్రేమతో గొడుగు వసంత యాదయ్య సేవా కార్యక్రమం చేపట్టి, గ్రామస్తులకు అండగా ఉంటున్నారు. అంతేకాకుండా తమ గ్రామానికి తనవంతుగా ఏదో చేయాలని తాపత్రయంతో సేవా చేస్తున్నారు. ఆదివారం 17 తేదీన తన సొంత నిధులతో మండల కేంద్రంలోని మేధా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు, మందులను పంపిణీ చేయాలనుకుంటున్నామని గొడుగు వసంత యాదయ్య తెలిపారు. ఇది ఒక వారం జరిగే ప్రక్రియ కాదనీ, నిరంతరం ప్రతివారం వైద్య శిబిరం గ్రామంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున గ్రామస్తులు ఆదివారం నిర్వహించబోయే మేధా వైద్య శిబిరానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

దేవాదాయ శాఖ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలో శ్రీ మహాదేవ స్వామి దేవాలయానికి సంబంధించిన భూములు సర్వే నెంబర్ 195లో 5 ఎకరాల 5 గుంటలు, 196లో 3 ఎకరాల 12 గుంటలు మొత్తం 8 ఎకరాల 17 గుంటల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దేవాలయానికి సంబంధించిన భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నందున శుక్రవారం చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ, దేవాదాయ శాఖ ఈఓ నరేందర్, గ్రామ సర్పంచ్ భానుతేజ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు గోపాల్, లక్ష్మినారి, శ్రీశైలం, రాములు, అనిల్ కుమార్, హరిక్రిష్ణ, మల్లారెడ్డి సమక్షంలో రద్దు చేసి దేవాదాయ శాఖ అధీనం చేసుకున్నారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-యాచారం

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు ప్రకటించడంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి యాచారం మండల పరిధిలోని మేడిపల్లిలో ఫార్మాబాధిత రైతులంతా ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి ఫార్మాసిటీని ఇక్కడి నుంచి తరలించాలని కోరిన ఎమ్మెల్యే రంగారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్, రైతులు అచ్చిరెడ్డి, కొండల్ రెడ్డి, కాన మోని గణేష్, దెంది మధుకర్ రెడ్డి, తాండ్ర మహేష్, కందుకూరి బాలరాజ్, గోదాసు నరసింహ, జంగయ్య బండ రాజు, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్
- మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-షాబాద్

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం నగరంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ డివిజన్ అధ్యక్షులు పెంటారెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

చందన్‌వెల్లి ఆస్పత్రిని సందర్శించిన గుజరాత్, యూపీ డాక్టర్ల బృందం



చందన్‌వెల్లి ఆస్పత్రిలో గుజరాత్, యూపీ డాక్టర్లతో మాట్లాడుతున్న డీఎం హెచ్‌వో వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-షాబాద్

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ నుంచి నేషనల్ క్వాలిటీ ఆస్యూరెన్స్ నిమిత్తం ఉత్తర్ ప్రదేశ్ నుంచి డాక్టర్ రాజేష్‌పటేల్, గుజరాత్ నుంచి డాక్టర్ శ్రీధర్‌రావు శుక్రవారం మండల పరిధిలోని చందన్‌వెల్లి ప్రాథమిక ఆస్పత్రిని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మౌలిక వసతులు, రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు.



ఆస్పత్రిలో స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటటేశ్వర్లు

-షాబాద్ ప్రాథమిక ఆస్పత్రికి మహర్దశ

కొన్నేండ్లుగా ఎదురుచూస్తున్న షాబాద్ ప్రాథమిక ఆస్పత్రికి మహర్దశ రాబోతుంది. సెర్ప్ సంస్థ ద్వారా షాబాద్ ఆస్పత్రికి కావల్సిన మరమ్మతులు, నూతన హంగులతో ఆధునీకరణ చేయడానికి ఈ సంస్థ ముందుకువచ్చింది. శుక్రవారం జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వీ దామోదర్, ఎంపీడీవో అనురాధ, సర్పంచ్ తమ్మలి సుబ్రమణేశ్వరీ రవీందర్ కలిసి ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం మరమ్మతులు పనులు ఎక్కడెక్కడ చేయాలని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... షాబాద్ ప్రాథమిక ఆస్పత్రిని అన్ని హంగులతో సుందరీకరణ చేసేందుకు సెర్ప్ సంస్థ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వరలక్ష్మీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా మన్సాన్‌పల్లి-కోళ్లపడకల్ రోడ్డు నిర్మాణ పనులు



నవతెలంగాణ-మహేశ్వరం

మన్సాన్‌పల్లి-కోళ్లపడకల్ రోడ్డు వయా ఘట్టుపల్లి బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నుంచి సుమారు రూ.15.20 కోట్ల నిధులు తీసుకొచ్చి శంకుస్థాపన చేశారు. మన్సాన్‌పల్లి, ఘట్టుపల్లి, ఆకన్పల్లి, కోళ్లపడకల్ పీడబ్ల్యూ రోడ్డు వరకు, రోడ్డు వెడల్పు కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు విస్తరణ కోసం భూములిచ్చేందుకు రైతులను ఒప్పించారు. అంతేకాకుండా రోడ్డు మధ్యలో వర్షం నీరు వెళ్లడానికి కల్వర్టులను కూడా నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో పొరండ్ల, కోళ్లపడకల్, ఆకన్పల్లి, ఘట్టుపల్లి, ఘట్టుపల్లి తండా, మన్సాన్పల్లి గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయి. రోడ్డు నిర్మాణంతో ఘట్టుపల్లి, ఆకన్పల్లి, కోళ్లపడకల్ గ్రామాల సర్పంచ్లు కొరుపోలు ప్రభాకర్‌రెడ్డి, యాదయ్య, నారాయణరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- ఏఈ సందీప్

నవతెలంగాణ-యాచారం

నేడు కరెంటు మరమ్మతుల దృష్ట్యా సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ సందీప్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి 11/ కెవి ఫీడర్‌కు సంబంధించి ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా తొలగించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరెంటు వినియోగదారులంతా సహకరించాలని ఏఈ కోరారు.

రాబోయే కాలంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే కాలంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామనీ, తమ పార్టీ ఆ బాధ్యతను నిర్వర్తిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈనెల 12,13,14 తేదీల్లో మూడురోజులపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం, రాష్ట్ర కమిటీ సమావేశాలను హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు.

కేంద్ర పరిశీలకులుగా ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎ విజయరాఘవన్ హాజరయ్యారు. శుక్రవారం తనను కలిసిన విలేకర్లతో తమ్మినేని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ అనుసరించిన ఎత్తుగడలు, ఫలితాలపై సమీక్షించామని చెప్పారు. తమ ఎత్తుగడలు సంతృప్తికరంగానే ఉన్నాయని అన్నారు. పోటీచేసిన 19 స్థానాల్లో గెలుస్తామని భావించకపోయినా ఓట్లు తక్కువ రావడం ప్రధాన లోపంగా పార్టీ గుర్తించిందని వివరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు నిర్ణయం కాలయాపన కావడం, చివరి నిమిషంలో పొత్తు సాధ్యం కాదని తేలాక ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని చెప్పారు. సన్నద్ధం కావడానికి సమయం సరిపోని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయని వివరించారు. బీఆర్ఎస్ మీద కోపం ఉన్న వారు కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ మీద వ్యతిరేకత ఉన్న వారు బీఆర్ఎస్‌కు ఓటేశారని చెప్పారు. సీపీఐ(ఎం) పట్ల అభిమానం ఉన్న వారు కూడా తమకు ఓటేయలేదని అన్నారు. సీపీఐ(ఎం) కుటుంబాలే ఓటేశాయి తప్ప సంప్రదాయంగా వేసే అభిమానులు ఈసారి ఓటేయలేదని వివరించారు. పార్టీ కమిటీలు, శాఖల్లోనూ గణనీయంగా లోపాలు జరిగాయని అన్నారు. ఈ లోపాలను సమీక్షించుకుని భవిష్యత్తులో పార్టీని పటిష్టం చేయడానికి అవసరమైన నిర్ణయాలు చేశామని చెప్పారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలనుకున్న ప్రజలు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామనీ, వివిధ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దామని చెప్తూ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లిందని తమ్మినేని అన్నారు. అయితే అభివృద్ధి కంటే ఈ పదేండ్ల కాలంలో వారి అహంభావం, అప్రజాస్వామిక ధోరణులను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌ను ఓడించాలని భావించారని అన్నారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత కాంగ్రెస్‌కు దోహదపడిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర, రేవంత్‌రెడ్డి నాయకత్వం, కర్నాటకలో విజయం, అధిష్టానం చొరవ, కాంగ్రెస్‌లో గ్రూపులన్నీ ఏకం కావడం వంటి పరిణామాలన్నీ కాంగ్రెస్ గెలుపునకు తోడ్పడ్డాయని వివరించారు.

2 గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వారంలోనే రెండు గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామమని తమ్మినేని చెప్పారు. వివిధ శాఖలపై సమీక్షలు, లోపాలను గుర్తించడం, వాటిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం సానుకూల సంకేతమని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి చేసిన వాగ్దానాలను అమలు జరపాలని కోరారు. ప్రజాస్వామికంగా పాలన అందించాలని సూచించారు. అలా జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ గాయపడడం బాధాకరం

ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గాయం కావడం, తుంటి ఎముక విరగడం, ఆస్పత్రిలో చేరడం, ఆపరేషన్ జరగడం బాధాకరమని తమ్మినేని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బీజేపీ గెలుపుపై లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలి

మునుగోడు ఎన్నికల ముందు ప్రదర్శించిన జోరు ఆ ఫలితాల తర్వాత బీజేపీలో కనిపించలేదని తమ్మినేని అన్నారు. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీకి ఓట్లు, సీట్లు రెట్టింపయ్యాయనీ, ఇది ఓ ప్రమాదకర సంకేతమని చెప్పారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బలపడడానికి ఇది సంకేతంగా ఉందన్నారు. లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే కాలంలో తమ పార్టీ ఆ దిశగా చొరవ చూపుతుందని అన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఇటీవల సంభవించిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకునే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. వాయిదా పడిన పోటీ పరీక్షలను నిర్వహించాలని సూచించారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, గ్రామీణ పేదల విషయంలో కాంగ్రెస్ వాగ్దానాలను అమలు చేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని అన్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు

ఈ ఎన్నికల్లో పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తమ్మినేని ధన్యవాదాలు చెప్పారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న ఈ తరుణంలోనూ పార్టీని ఆదరించి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు ప్రకటించారు.

సెంట్రమ్ మల్టీవిటమిన్, ప్రోటీన్ పౌడర్ల అంబాసిడర్‌గా నటీ కాజల్ అగర్వాల్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచంలోనే నంబర్ 1 మల్టీవిటమిన్ బ్రాండ్ చసెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్ మరియు ప్రోటీన్‌ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి, ఎంటర్‌ప్యూనర్ కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. పలువురు భారతీయులకు వారి మొత్తం పోషకాహార అవసరాల గురించి తెలియకపోవచ్చు. నిజానికి, 10 మంది భారతీయులలో 8 మంది మల్టీవిటమిన్ లోపంతో సమస్యలు ఎదుర్కొంటూ ఉండేందుకు అవకాశం ఉందిలి. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీవిటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

రాష్ట్రంలో 40,000 మంది విద్యార్థులకు విస్తరించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్

నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణలో తమ "అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్" కార్యక్రమాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది, ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ భాగస్వామ్యంతో 31 జిల్లాల్లోని 120 ప్రభుత్వ పాఠశాలలకు ఈ కార్యక్రమం తీసుకువస్తుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం 40,000 మంది పాఠశాల పిల్లలను చేరుకోవడం, డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కార్యక్రమం రెండు ప్రధాన అంశాలపై దృష్టి పెడుతుంది: ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా జ్ఞానాన్ని బలోపేతం చేయడం: వ్యక్తిగతీకరించిన అభ్యాస వేదిక, మైండ్‌స్పార్క్ ద్వారా, ఐదు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థులు గణితం మరియు భాషలలో అభ్యాస అంతరాలను తగ్గించడానికి తగిన సూచనలను అందుకుంటారు.

కంప్యూటర్ సైన్స్ కాన్సెప్ట్‌లను పరిచయం చేయడం: code.org నుండి ఎంగేజింగ్ వర్క్‌బుక్‌లు మరియు ఇంటరాక్టివ్ అవర్ ఆఫ్ కోడ్ కార్యకలాపాలు విద్యార్థులకు సీక్వెన్సింగ్, లూప్‌లు మరియు ఎన్‌కోడింగ్ వంటి అవసరమైన కోడింగ్ కాన్సెప్ట్‌లను పరిచయం చేస్తాయి.

100+ హెచ్‌డీ ఛానెల్‌లను ప్రారంభించిన మొదటి ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో అతిపెద్ద కంటెంట్ పంపిణీ ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే, ఇప్పుడు 100o హెచ్‌డి ఛానెళ్లను ప్రసారం చేస్తున్న మొదటి డిటిహెచ్ కంపెనీగా అవతరించి, మరో మైలురాయిని చేరుకుంది. దేశంలో మొట్టమొదటి డిమాండ్-ఆధారిత ఉపగ్రహం జీఎస్ఏటీ-24 సేవలు అందుబాటులోకి వచ్చిన అనంతరం, టాటా ప్లేకు దేశంలో అతిపెద్ద స్యాటిలైట్ బ్యాండ్‌విడ్త్ లభించింది. తాము కొత్తగా చేరుకున్న మైలురాయి గురించి టాటా ప్లే మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హరిత్ నాగ్‌పాల్ మాట్లాడుతూ, "ఎప్పటికప్పుడు వృద్ధి చెందుతున్న మా చందాదారుల ఇన్ఫోటైన్‌మెంట్ అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యతతో కూడిన పిక్చర్, శబ్దంతో అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా వీక్షకుల కోసం బ్రాడ్‌కాస్టర్‌లు హెచ్‌డీలో మరిన్ని ఛానెళ్లను అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుతున్నాము" అని తెలిపారు.

ఇనార్బిట్ మాల్ క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

నవతెలంగాణ - హైదరాబాద్



ఈ సంవత్సరంలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీజన్‌ను వేడుకగా జరుపుకోవడానికి సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌కి వెళ్లడానికి సిద్ధంగా ఉండండి. క్లిష్టంగా రూపొందించబడిన మాల్ డెకర్ ఇన్‌స్టా-విలువైన క్షణాల కోసం పరిపూర్ణమైన అనేక ఫోటో-ఆప్‌లను అందిస్తుంది. క్రిస్మస్ చెట్టు చుట్టూ వినూత్నమైన చిట్టడవి లాంటి ఇన్‌స్టాలేషన్ అద్భుతానికి తక్కువ ఏమీ లేదు. అందమైన రెయిన్‌డీర్‌లు, నట్‌క్రాకర్‌లతో అలంకరించబడిన సొరంగంలోకి ప్రవేశించి క్రిస్మస్ మాయాజాలాన్ని అనుభవించవచ్చు. సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన వర్క్‌షాప్‌లు, కార్యకలాపాల ఉత్తేజకరమైన లైనప్ కూడా ఉంది. డిసెంబర్ 16, 17 తేదీల్లో, సందర్శకులు క్యారికేచర్, మాగ్నెట్-మేకింగ్ వర్క్‌షాప్‌లు, మరిన్నింటిలో పాల్గొనవచ్చు.

బడ్జెట్ సెగ్మెంట్లో ఐటెల్ ఏ05 లాంచ్

నవతెలంగాణ - హైదరాబాద్



భారత్‌కు చెందిన ప్రము ఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌ఐటెల్ తన తాజా స్మార్ట్‌ఫోన్, ఐటెల్ ఏ05ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆకర్షణీయంగా రూ 6,099 ధరతో ఏ05 ఎస్ పెద్ద 6.6-అంగుళాల హెచ్‌ం డ్రాప్ డిస్ప్లే, 4000 మెగాహెడ్జెస్ బ్యాటరీ, 8 ఎంపి ఏఐ కెమెరాలు మరియు మరిన్ని ఫీచర్లతో పంచ్ను ప్యాక్ చేస్తుంది. ఏ05 ఎస్ క్రిస్టల్ బ్లూ, గ్లోరియస్ ఆరెంజ్, మేడో గ్రీన్, నెబ్యులా బ్లాక్. నాలుగు అందమైన రంగు ఎంపికలలో స్లిమ్ బాడీని కలిగి ఉంది కాలింగ్, వెబ్ బ్రౌజింగ్, వీడియో చూడటం, సాధారణ గేమింగ్ మరియు మరిన్ని రోజువారీ పనుల కోసం సున్నితమైన పనితీరును అందిస్తుంది. ఇది శక్తి వినియోగదారుల కోసం ఉదారంగా 4000 మెగాహెడ్జెస్ బ్యాటరీని ప్యాక్ చేస్తుంది, అయితే ఇది ఉదారంగా 64 జిబి ర్యాం అత్యంత తీవ్రమైన మీడియా ఔత్సాహికులను ఎనేబుల్ చేస్తుంది. లాంచ్లో ఐటెల్ ఇండియా సీఈఓ అరిజీత్ తలపాత్ర మాట్లాడుతూ, శైలి, రోజువారీ వినియోగం యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందించే కొత్త 05 లను విడుదల చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. డిజిటల్ ఇండియా కార్యక్రమాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు మా ప్రయత్నాలకు ఏ05 పరాకాష్ట. బెస్ట్-ఇన్-క్లాస్ డిస్ప్లే బ్యాటరీ, కెమెరాలు, నాలుగు ఆకర్షణీయమైన రంగులలో అత్యాధునిక డిజైన్తో ప్యాక్ చేయబడిన ఏ05 ఎస్ సరసమైన ఇంకా ఫీచర్-లోడ్ చేయబడిన పరికరం కోసం వెతుకుతున్న వినియోగదారులను ఆకట్టుకుంటుంది అని అన్నారు.

మాకు ఛాంబర్స్ కేటాయించండి

- స్పీకర్ జి.ప్రసాద్ కుమార్‌కు బీజేపీ ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ లాబీలో, బయట కూడా తమకు ఛాంబర్ కేటాయించాలని బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారి వినతి మేరకు పలు గదులను వారిని పరిశీలించాల్సిందిగా సూచనలు చేసినట్టు తెలిసింది. గతంలో బీజేపీ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా గది కేటాయించలేదు. అసెంబ్లీ నియమ, నిబంధనల ప్రకారం ఒక పార్టీ నుంచి కనీసం ఐదుగురు సభ్యులుంటేనే గది కేటాయిస్తారనే నిబంధన ఉండటంతో గతంలో వారికి గది కేటాయించలేదు. ఇప్పుడు బీజేపీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలున్న నేపథ్యంలో వారికి లాబీతో పాటు బయట కూడా బీజేపీ ఎల్పీ ఛాంబర్ కేటాయించనున్నారు.

బీజేపీలో కుంపట్లు

- బండి సంజయ్‌కి వ్యతిరేకంగా సీనియర్ల తిరుగుబావుటా
- నేడు సంజయ్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌స్థాయి నాయకుల సమావేశం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీలో కుంపట్లు కొనసాగుతున్నాయి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు సీనియర్లు బండి సంజయ్‌పై తిరుగుబావుటా ఎగరవేశారు. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఒంటెద్దు పోకడతో పార్టీని 'బండి' బలహీనపరిచారంటూ రెండ్రోజుల కిందట సమావేశమై సంజయ్ పట్ల వ్యతిరేకగళం విప్పారు. దీనికితోడు పార్టీలో వ్యక్తిపూజ ఎక్కువైందని, బీజేపీలో అందరూ సమానమేనంటూ సంజయ్‌నుద్దేశించి ఇటీవల దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలూ వైరల్‌గా మారాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న సీనియర్లంతా అసెంబ్లీ ఎన్నికల్లో సంజయ్ ఓటమి తరువాత మళ్లీ ఒక్కటై వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం ఇవ్వొద్దంటూ తీర్మానించి, ఆ పార్టీ అధిష్టానానికి పంపేందుకు సిద్ధమయ్యారు. ఇదే సమయంలో నేడు కరీంనగర్ పార్లమెంట్ స్థాయి శ్రేణులతో సంజయ్ సమావేశం ఏర్పాటు చేయడం ఆ పార్టీలో కలకలం రేపుతోంది.

పొన్నంకు వృత్తిసంఘాల శుభాకాంక్షలు..



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేతి వృత్తి సంఘాల సమన్వయ కమిటీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం కృష్ణస్వామి, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి కుమారస్వామి, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిలు తదితరులు మంత్రిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వృత్తిదారులకిచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పౌరసరఫరాలపై మంత్రి సమీక్ష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో మహాలక్ష్మి పథకం కింద రూ.500కు వంట గ్యాస్ సిలెండర్ ఇచ్చే అంశంపై ఉన్నతాధికారులతో పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. శుక్రవారం సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ, రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా తదితర అంశాలపై చర్చించారు.

1,800 నర్సింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- మంత్రి దామోదర తొలి సంతకం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,800 నర్సింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత ఫైలుపైతొలి సంతకం చేశారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశలలో ఉన్న సంగతి తెలిసిందే..గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చెయ్యాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నియామక ప్రక్రియను చేపట్టిన సంగతి విదితమే.ఇందులో భాగంగా 5,204 మంది స్టాఫ్ నర్సుల నియామకానికి ఉద్యోగ ప్రకటన వెలువడింది. సుమారు 40 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకోగా, రాత పరీక్ష నిర్వహించి 'కీ'ని కూడా విడుదల చేసింది. ఆ నియామకాలను వెంటనే చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





ఆత్మహత్యకు అనుమతించండి

సహచరుల లైంగిక వేధింపులతో జీవితంపై విరక్తి : మహిళా జడ్జి లేఖ

- స్పందించిన సుప్రీం, నివేదిక కోసం ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ : తన ఆత్మహత్యకు అనుమతి నివ్వాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని ఒక మహిళా న్యాయమూర్తి రాసిన బహిరంగ లేఖపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ శుక్రవారం స్పందించారు. మహిళా జడ్జి చేసిన ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం. కుర్హేకర్ అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సెక్రెటరీ జనరల్ పేర్కొన్నారు. "నా జీవితాన్ని గౌరవప్రదంగా ముగించుకోవడానికి నన్ను అనుమతించండి. నా జీవితాన్ని అంతం చేసుకోనివ్వండి " అని బందాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తి చీఫ్ జస్టిస్‌కు రాసిన బహిరంగ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. బారాబంకిలో పనిచేస్తున్న సమయంలో జిల్లా జడ్జి అతని సహచరులు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. " నేను చాలా తీవ్రంగా లైంగిక వేధింపులకు గురయ్యాను. నన్ను పురుగుకంటే హీనంగా చూస్తున్నారు. గౌరవప్రదంగా నా జీవితాన్ని అంతం చేసుకునేందుకు అనుమతించండి " అని ఆ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది జులైలో తాను హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశానని, విచారణకు ఆదేశించారని అయితే ఆ విచారణ ఓ "ప్రహసనం, బూటకం" అని పేర్కొన్నారు. సాక్షులు జిల్లా జడ్జికి సబార్డినేట్‌లని, తమ యజమానికి వ్యతిరేకంగా వారు సాక్ష్యమిస్తారని కమిటీ ఎలా భావించిందో, నా అవగాహనకు కూడా అందడం లేదు " అని పేర్కొన్నారు. విచారణ సక్రమంగా జరిగేలా దర్యాప్తు పూర్తయ్యేంతవరకు అతనిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టును కోరానని, అయితే కేవలం ఎనిమిది సెకన్ల వ్యవధిలోనే తన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఇక తనకు జీవించాలనే కోరిక లేదని, గత ఏడాదిన్నర కాలంగా తనను నడిరోడ్డుపై పడేశారని, ప్రాణం లేని, నిర్జీవమైన ఈ శరీరాన్ని ఇలా మోయడం వల్ల ప్రయోజనం లేదని, తన జీవితానికి ఎలాంటి లక్ష్యం లేదని రెండు పేజీల సుదీర్ఘ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

లైంగిక వేధింపులకు పాల్పడు తున్నారంటూ బాధితులురాలు ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే చర్య తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ కోరింది. న్యాయ వ్యవస్థలతో సహా అన్ని వ్యవస్థల్లోనూ పిఒఎస్‌హెచ్ చట్టాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎఐసిసిడబ్ల్యుడబ్ల్యు కన్వీనర్ ఎ.ఆర్.సింధూ ఒక ప్రకటనలో కోరారు. ఉన్నత స్థాయిలో వున్న మహిళా న్యాయమూర్తిపైనే ఇటువంటి వేధింపులు జరగడం పట్ల సీఐటీయూ, మహిళా సబ్ కమిటీ, అఖిల భారత వర్కింగ్ వుమెన్ సమన్వయ కమిటీ ఆవేదన వ్యక్తం చేశాయి. లైంగిక వేధింపులతో కలిసి జీవించడమెలాగో భారతదేశంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు తెలియచేయాలనుకుంటున్నట్లు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పని ప్రదేశాల్లో పిఒఎస్‌హెచ్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తూనే వుందని గుర్తు చేశారు. ఈ కేసులో దర్యాప్తుకు చీఫ్ జస్టిస్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

నేరుగా వేతనాలివ్వాలి

మంత్రి తుమ్మలకు వినతి

తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, మార్కెట్ కమిటీల ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్(సీఐటీయూ) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తుమ్మల నాగేశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుమారు 182 వ్యవసాయ మార్కెట్ యార్డులు, చెక్‌పోస్టుల్లో సుమారు 1,200 సెక్యూరిటీ గార్డులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ యార్డుల్లో రైతుల సరుకులను రక్షించడం, చెక్‌పోస్టుల్లో వ్యవసాయ, దినుసుల రవాణా వాహనాలను ఆపి తనిఖీ చేసి స్వయంగా ఆన్‌లైన్ ద్వారా రశీదు జారీ చేసి, మార్కెట్ ఫీజు వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేయడంతో పాటు ఆదాయం పెంచడంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, నేరుగా మార్కెట్ కమిటీల నుంచే వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రికి వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము, ఉపాధ్యక్షులు జి. లక్ష్మణ్, బలీ సదయ్య, ముస్తాక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్. రమేష్, వై. రామాంజయ్య, బి. మహేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్, లక్ష్మయ్య, జె. పాండురంగారావు, కె. దీక్షిత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం

చెరుకువాడలో రోడ్డు ప్రమాదం

- తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మతి
- ఏపీ రాష్ట్ర క్యాబినెట్, చంద్రబాబు, సీపీఐ(ఎం) సంతాపం



భీమవరం: ప్రజా ఉద్యమాల ముద్దుబిడ్డ ఉభయ గోదావరి జిల్లాల పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ తుది శ్వాస విడిచారు. ఉండి మండలం చెరుకు వాడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. ఏలూరు జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం బయలుదేరిన ఎమ్మెల్సీ సాబ్జీ ఆకివీడులో నాలుగు రోజుల నుంచి జరుగు తున్న అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి భీమవరం వస్తుండగా చెరుకువాడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయింది. వ్యాగన్ ఆర్ కార్లో ఎదుర సీట్లో కూర్చున్న సాబ్జీకి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడి నుంచి పోలీస్ వాహనంలో భీమవరం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్రజానీకం సందర్శనార్థం సాబ్జీ మృత దేహాన్ని భీమవరం ఆస్పత్రిలో ఉంచారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ రాజు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు సాబ్జీకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి బలరం, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి, సీఐటీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెన్ని గోపాలన్, కే రాజా రామ్మోహన్ రాయ్, యుటిఎఫ్ నేతలు, కార్మిక వర్గం అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాస్వామ్య శక్తులకు బాధాకరమైన అంశం : పీడీఎఫ్ ఎమ్మెల్సీలు

పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి పట్ల పీడీఎఫ్ ఏపీ ఎమ్మెల్సీల తరపున కేఎస్ లక్ష్మణ్ రావు, ఐ వెంకటేశ్వరరావు సంతాప ప్రకటించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయుడుగా ఉద్యమ నాయకుడిగా పనిచేస్తూ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలలో భాగస్వామి అయ్యారని తెలిపారు. 2021 మార్చిలో తూర్పు గోదావరి పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు : పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ సంతాపం ప్రకటించారు. సాబ్జి మృతి యూటీఎఫ్ ఉద్యమానికి, ఉపాధ్యాయుల ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ దిగ్భ్రాంతి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ శుక్రవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. చురుకైన నాయకుడు, సమరశీల ఉద్యమకారుడు సాబ్జీ మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ప్రజాఉద్యమాలకు తీరని లోటు : బి వెంకట్

ఉపాధ్యాయ ఉద్యమ నేత, యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ మరణం కలచి వేసిందని ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. సుదీర్ఘకాలంగా ఆయనతో పరిచయాలు ఉన్నాయనీ, ఆయన అకాల మరణం వారి కుటుంబంతో పాటు ప్రజా ఉద్యమాలకు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు తీరనిలోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలు అనేకం ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.